అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక



epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com



అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955




సంపుటి : 17 సంచిక : 329 | 08-01-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00


# ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉచిత సలహాలు

- అవేవీ పట్టించుకోకుండా భారత్ భద్రతపై దృష్టి
- విదేశాంగమంత్రి జైశంకర్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

పాకిస్థాన్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పశ్చిమ దేశాలు కపటత్వం ప్రదర్శించడంపై విదేశాంగ మంత్రి జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు వేల మైళ్ల దూరంలో ఉన్న ఆ దేశాలు ఉద్రిక్తతల సమయంలో ఆందోళన చెందినట్లు చెప్పాయని.. కానీ అవేవీ తమ సొంత ప్రాంతంలో జరుగుతున్న వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. లక్సెంబర్గ్‌లోని భారత కమ్యూనిటీ సభ్యులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సాయం చేయాలనుకునే వారితో కలిసి పని చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంటుందని జైశంకర్ పేర్కొన్నారు. అదే.. పాకిస్థాన్‌లా ప్రవర్తిస్తే మాత్రం వాటికి అలాగే సమాధానం చెబుతామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలు దేనిని ఏమేరకు ప్రభావితం చేస్తాయో చెప్పడం కష్టమన్నారు. ఆలోచన లేకుండా ఎక్కడో దూరంగా కూర్చొన్నవారు.. ఉచిత సలహాలు ఇస్తున్నారని, అవి కొన్నిసార్లు స్వార్థంగా, నిర్లక్ష్యంగా ఉంటున్నాయన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు తమ స్వార్థం కోసం మాత్రమే పని చేస్తున్నాయన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎలా వ్యవహరించాలనే దానిపై పలు దేశాలు భారత్‌కు సలహాలు ఇచ్చాయన్నారు.





## ఆరెంజ్ డైరెక్టర్ సునీల్‌కుమార్ అరెస్ట్

2

జీఎస్టీ పన్ను ఎగవేత కేసులపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ హైదరాబాద్ జోనల్ యూనిట్ దాడులను మరింత ముమ్మరం చేసింది. డేటా అనలిటిక్స్, అంతర-ఏజెన్సీ సమన్వయంతో సేకరించిన ప్రత్యేక సమాచారంతో, భారీ స్థాయిలో జరుగుతున్న అంతర్రాష్ట్ర పన్ను మోసాల వెనుక ఉన్న కీలక వ్యక్తులపై చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జీఎస్టీ చట్ట ఉల్లం ఘనలకు పాల్పడ్డ ఇద్దరు ప్రముఖ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లను డీజీజీఐ అధికారులు అరెస్టు చేశారు.



2

## ఐ బొమ్మ రవికి కోర్టులో చుక్కెదురు

పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవికి నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. అతడి బెయిల్ పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని రవి కోర్టును ఆశ్రయించాడు. కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అతడికి విదేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే దేశం దాటి వెళ్లిపోయే అవకాశం ఉందని తెలిపారు.

# సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

- అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్
- ప్రపంచ పర్యాటకంగా తెలంగాణ అభివృద్ధి
- అధికారులతో కలిసి సమీక్షించిన మంత్రి జూపల్లి

ఈ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతున్నామని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.





2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

### నవీన్ రావు తండ్రికి సిట్ నోటీసులు

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండల్ రావుకు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అంతేకాదు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొడుకు సందీప్ రావుకు కూడా నోటీసులు ఇచ్చారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు జూబ్లీహిల్స్ పీఎస్‌కి రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్సీ నవీన్ రావును సిట్ అధికారులు విచారించారు. దాదాపు 9 గంటల పాటు విచారణ సాగింది. ఉదయం 11 గంటలకు మొదలైన విచారణ రాత్రి 8 గంటల వరకు సాగింది. బీఆర్ఎస్ పెద్దలతో ఉన్న ఆర్థిక సంబంధాల గురించి నవీన్ రావును అధికారులు విచారించినట్లు సమాచారం. విచారణ అనంతరం నవీన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. గతంలో విచారణకు హాజరయ్యానని, అప్పట్లో మూడు గంటల పాటు అధికారులు తనను విచారించారని చెప్పారు. అప్పుడు చెప్పిన విషయాలనే ఇప్పుడు కూడా చెప్పానని అన్నారు. విచారణకు సహకరించానని, మళ్లీ పిలిచినా కూడా వస్తానని స్పష్టం చేశారు.

## ఢిల్లీలో కాలుష్యానికి తోడు చలి తీవ్రత

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఢిల్లీలో గాలి నాణ్యతలు పడిపోయాయి. చలి తీవ్రత కూడా పెరిగింది. బుధవారం ఉదయం, మధ్యాహ్నం దట్టమైన పొగమంచు కురవడంతో భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌ని జారీ చేసింది. బుధవారం ఉదయం ఢిల్లీలో ఎక్యూఐ 336 స్థాయి వద్ద నమోదైంది. దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) వెరీ పూర్ కేటగిరీలో వర్గీకరించింది. నెహ్రూ నగర్‌లో ఎక్యూఐ 360 స్థాయిలు నమోదయ్యాయి. 21 పర్యవేక్షణా కేంద్రాల్లో ఎక్యూఐ స్థాయిలు వెరీ పూర్, 14 కేంద్రాల్లో పూర్ కేటగిరీలో ఎక్యూఐ స్థాయిలు నమోదయ్యాయని సిపిసిబి పేర్కొంది.



## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### 'బాకీ కార్డుల'ను ఆవిష్కరించిన శ్రీనివాసగౌడ్

మహబూబ్‌నగర్, అక్షరకలం ప్రతినిధి

మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ 'బాకీ కార్డుల'ను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా విఫలమైనదని ఆరోపించారు. మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం, విద్యార్థులకు స్కూటీలు, రైతులకు రైతు భరోసా సహాయం మరియు రుణమాఫీ చేయకుండా ప్రజలకు బాకీ పడిందన్నారు. ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు. ఈ బాకీలు ఎప్పుడూ చెల్లిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## జైలులో మత్తు పదార్థాల సరఫరా

### నిజామాబాద్ జైలర్ ఉపేందర్ సస్పెన్షన్

నిజామాబాద్, అక్షరకలం ప్రతినిధి

జిల్లా జైలులో గంజాయి దొరికిన ఘటనపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. జైలులో డ్రగ్స్‌తో పాటు ఇతర మత్తు పదార్థాలు సరఫరా అవుతుందన్న ఆరోపణలపై జైళ్ల శాఖ డీఐజీ, ఐజీ పూర్తి స్థాయిలో విచారణ జరిపారు. ఈ విచారణ నివేదిక ఆధారంగా జైలర్ ఉపేందర్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. మరో జైలర్ సాయి సురేశ్‌ను ఆదిలాబాద్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా ఉత్తర్వులు ఇచ్చారు. అలాగే సూపరింటెండెంట్ దశరథాన్ని నెల రోజులు సెలవులపై వెళ్లాలని ఆదేశించారు. ఇక వరంగల్ జైలర్‌గా పనిచేస్తున్న పూర్ణచందర్‌కు నిజామాబాద్ జైలర్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చినట్లు తెలుస్తోంది. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆనంద్‌రావుకు ఇంచార్జి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు అప్పగించారు. జైలు అధికారులతో కలిసి పనిచేసినట్లు తేలిన ఖైదీలను ఇతర జైళ్లకు మార్చారు.

## తమిళనాట మారుతున్న సమీకరణాలు

### అన్నా డిఎంకె కూటమిలోకి పిఎంకె

చెన్నై,

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అన్నాడీఎంకే, బీజేపీ కూటమి తో పట్టలి మక్కల్ కట్టి పిఎంకె చేతులు కలిపింది. పీఎంకే అధ్యక్షుడు అంబుమణి రామదాస్ తమిళనాడు మాజీ సీఎం, అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామిని కలుసుకుని ఎన్డీయే కూటమిలో చేరుతున్నట్టు ప్రకటించారు. అంబుమణి రామదాస్‌తో కలిసి పళనిస్వామి మీడియాతో మాట్లాడుతూ, పీఎంకే చేరికతో తమ కూటమి మరింత బలపడిందని, మరి కొన్ని పార్టీలు కూడా తమతో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయన చెప్పారు. తమది 'విక్టరీ అలయెన్స్' అని ప్రకటించారు. అన్నాడీఎంకే నాయకత్వంలో ఎన్డీయేలో చేరేందుకు పీఎంకే చేతులు కలిపినట్టు అంబుమణి రామదాస్ తెలిపారు. మహిళల భద్రత, రైతులు, నిరుద్యోగం వంటి అంశాల్లో అధికార డీఎంకేపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, డీఎంకేను గద్దె దించడమే లక్ష్యంగా తాము పనిచేస్తామని చెప్పారు. భారీ మెజారిటీతో గెలిచి అన్నాడీఎంకే నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఈ ఏడాది ప్రథమార్థంలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# 50 కోట్ల జిఎస్టీ పన్ను ఎగవేత

### ఆరెంజ్ డైరెక్టర్ సునీల్ కుమార్ అరెస్ట్

### ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ఎంపి చేతన్ కూడా అరెస్ట్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

జీఎస్టీ పన్ను ఎగవేత కేసులపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ హైదరాబాద్ జోనల్ యూనిట్ దాడులను మరింత ముమ్మరం చేసింది. డేటా అనలిటిక్స్, అంతర-ఏజెన్సీ సమన్వయంతో సేకరించిన ప్రత్యేక సమాచారంతో, భారీ స్థాయిలో జరుగుతున్న అంతర్రాష్ట్ర పన్ను మోసాల వెనుక ఉన్న కీలక వ్యక్తులపై చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జీఎస్టీ చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డ ఇద్దరు ప్రముఖ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లను డీజీజీఐ అధికారులు అరెస్టు చేశారు. జనవరి 6న జరిగిన ఈ అరెస్టులు పన్ను మోసాల తీవ్రతను మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. మెసర్స్ ఆరెంజ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ప్రయాణికుల నుంచి వసూలు చేసిన రూ.28.24 కోట్ల జీఎస్టీని గడువు ముగిసిన మూడు నెలలు గడిచినా ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా అక్రమంగా దాచుకున్నట్టు దర్యాప్తులో వెల్లడైంది. అదే విధంగా, మెసర్స్ ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతన్ ఎన్ రూ.22 కోట్ల మేర నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసానికి సూత్రధారిగా వ్యవహరించినట్టు డీజీజీఐ గుర్తించింది. ఈ ఇద్దరిపై సీజీఎస్టీ చట్టం నిబంధనల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్టు అధికారులు తెలిపారు. సంఘటితంగా జరుగుతున్న పన్ను మోసాలపై నిరంతర ఒత్తిడి కొనసాగించేందుకు ఈ చర్యలు తీసుకున్నామని డీజీజీఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ స్పష్టం చేసింది. పన్ను చెల్లింపుదారులు చట్టాన్ని గౌరవిస్తూ వ్యవహరించాలని, జీఎస్టీ ఎగవేతకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని డీజీజీఐ హెచ్చరించింది.

# ఐ బొమ్మ రవికి కోర్టులో చుక్కెదురు

### ఐదు కేసుల్లో బెయిల్‌ను తిరస్కరించిన నాంపల్లి కోర్టు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవికి నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. అతడి బెయిల్ పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని రవి కోర్టును ఆశ్రయించాడు. కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అతడికి విదేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే దేశం దాటి వెళ్లిపోయే అవకాశం ఉందని తెలిపారు. విచారణ జరిపిన న్యాయస్థానం రవి బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని ఐ బొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి ఇటీవల నాంపల్లి కోర్టును ఆశ్రయించాడు. ఈ బెయిల్ పిటిషన్లపై బుధవారం నాడు నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తాను హైదరాబాద్ వదిలి వెళ్లనని.. పోలీసు విచారణకు సహకరిస్తానని రవి కోర్టుకు తెలిపారు. ఇకపై పైరసీ చేయనని మొర పెట్టుకున్నాడు. మరోవైపు కేసు దర్యాప్తు దశలో ఉన్నదని పోలీసులు కోర్టుకు తెలిపారు. అలాగే ఇమ్మడి రవికిరవికి పలు దేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం ఐబొమ్మ రవి అభ్యర్థనను తోసిపుచ్చింది. ఐదు కేసుల్లోనూ బెయిల్ ఇచ్చేందుకు తిరస్కరించింది. ఆ బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది.

# వరంగల్ చౌరస్తాలో వివాహిత హల్‌చల్

### భర్తపై కత్తితో దాడికి యత్నం

**వరంగల్, అక్షరకలం ప్రతినిధి**

వరంగల్ చౌరస్తాలో ఓ వివాహిత కత్తి పట్టుకుని హల్‌చల్ చేసింది. భర్త వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని కత్తితో దాడికి యత్నించింది. భార్య నుండి తప్పించుకునేందుకు భర్త జ్యువలరీ షాపులోదాక్కున్నాడు. వెంటనే డయల్100 కి ఫోన్ చేశాడు. అక్కడికి చేరుకున్న పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి మహిళ చేతిలోని కత్తిని పోలీసులు లాక్కున్నారు. తనకు న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగింది వివాహిత జ్యోత్స్న. తన భర్త శ్రీకాంత్ అక్రమ సంబంధం పెట్టుకొని తనకు విడాకులు ఇస్తున్నాడని ఆరోపించింది. తనకు ఉండడానికి చోటు లేకుండా వేధింపులకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఆస్తిని, పిల్లలను తనకు కాకుండా చేస్తున్నాడని మండిపడింది. కాగా విడాకుల కోసం భర్త శ్రీకాంత్ కోర్టు మెట్లు ఎక్కినట్లు తెలిపింది. పోలీసులు వివాహితకు నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కేరళలో అయ్యప్పల కారుకు ప్రమాదం

### ప్రమాదంలో హైదరాబాద్ వాసి దుర్మరణం

**హైదరాబాద్,అక్షరకలం ప్రతినిధి**

శబరిమల యాత్ర ముగించుకుని తిరిగి వస్తున్న భక్తుల వాహనం కేరళలో రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో హైదరాబాద్‌కు చెందిన ఉద్యోగి అశోక్ మృతి చెందారు, మరో ముగ్గురు కుటుంబ సభ్యులు గాయపడ్డారు. ప్రమాదం బుధవారం ఉదయం 5:30 గంటలకు మువత్తుపుళ్ పెరుంబవూర్ రోడ్డులోని త్రిక్కలత్తూర్, కవుంపాడు వద్ద జరిగింది. భక్తులు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు, ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీని ఢీకొట్టింది. ప్రమాదంలో గాయపడ్డవారిలో కొడుకు, అల్లుడు తీవ్రంగా గాయపడ్డారు. అల్లుడు ఆరోగ్యం అత్యంత విషమంగా ఉంది. గాయపడినవారిని స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.. సమాచారం అందుకున్న వెంటనే మువత్తుపుళ్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అదే ప్రాంతంలో నెల క్రితం అయ్యప్ప భక్తుల బస్సు మరియు లారీ ఢీకొన్న ఘటన జరిగింది. ఆ సమయంలో ఎవరికి గాయాలు కాలేదు. ఈ ప్రమాదంపై తగిన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

# జగన్ ఐదేళ్ల కాలయాపనతో రాజధానికి గ్రహణం

### విశాఖను వాణిజ్యనగరంగా అభివృద్ధి చేస్తున్నాం

### అభివృద్ధి కోసమే తక్కువ ధరలకు భూములిచ్చాం

### యువతకు ఉద్యోగాల కల్పన కూడా మా లక్ష్యం

### మీడియా సమావేశంలో మంత్రి లోకేశ్ స్పష్టం

**విశాఖపట్నం,**

అమరావతికి చట్టబద్ధత ఉంది కాబట్టే గత ప్రభుత్వం రాజధానిని తరలించలేక పోయిందని ఏపీ ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మూడు రాజధానులంటూ ఐదేళ్ల కాలయాపన కారణంగా రాజధాని లేకుండా చేశారని అన్నారు. భూములు ఇచ్చిన రైతులను ఆగం చేశారని మండిపడ్డారు. విశాఖపట్నంలో మీడియాతో లోకేశ్ మాట్లాడారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకూ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పెట్టుబడుల విషయంలో దేశంలోనే టాప్‌లో ఉన్నామని గుర్తు చేశారు. రాజధాని అమరావతికి మంచి విమానాశ్రయం కావాలి.. అందుకే భూసేకరణ చేస్తున్నాం అని అన్నారు.. ప్రాజెక్టుల పూర్తికి సమయం పడుతుంది. శ్రీకాకుళం నుంచి అనకాపల్లి వరకు వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఎకరం 99 పైసలకే ఇస్తున్నారంటూ కొందరు ఆరోపణలు చేస్తున్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెరగాలి.. మన యువతకు ఉద్యోగాలు రావాలంటే పెట్టుబడులను ఆకర్షించాల్సి ఉందన్నారు. అనేక కంపెనీలు పోటీపడి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్థిక రాజధాని విశాఖే కాబట్టి ఇక్కడ అభివృద్ధిపై ఫోకస్ పెట్టామని అన్నారు. అలాగే ఇక్కడ పెద్ద ఎత్తున ఐటి కంపెనీలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అందుకే ఇక్కడకి పెట్టబడులు వస్తున్నాయి. విశాఖకు ఐటీ, ఫార్మా, డేటా సెంటర్, స్టీల్ సిటీలు వస్తున్నాయి. అన్ని ప్రభుత్వ విధానం అని వివరించారు.

# సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

### అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్

### ప్రపంచ పర్యాటకంగా

### తెలంగాణ అభివృద్ధి

### అధికారులతో కలసి సమీక్షించిన మంత్రి జూపల్లి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఈ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతున్నామని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 13 నుంచి 17 వరకు 'కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్' పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఫెస్టివల్‌లో 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ప్లయర్స్, అదేవిధంగా మన దేశంలోని 15 రాష్ట్రాల కైట్ ప్లయర్స్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఉత్సవంలో వివిధ రాష్ట్రాలకు చెందిన స్వీట్ స్టాల్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ షో కోసం ఏవియేషన్ అనుమతి ఇప్పటికే తీసుకున్నామన్నారు. ఈ










బెలూన్ షో బుకింగ్ కోసం ఆన్‌లైన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో పగలు గోల్ఫ్ కోర్స్, పరేడ్ గ్రౌండ్‌లో నైట్ డ్రోన్ షోలు కూడా ఉంటాయన్నారు. చెరువుల పరిరక్షణ లక్ష్యంగా నగరంలోని అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్ కార్యక్రమం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. పర్యాటకం అంటే కేవలం వినోదం కాదు, ఇది రాష్ట్ర ఆర్థిక రంగానికి చుక్కాని. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిస్తూ రెవెన్యూను, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తుంది. పర్యాటకం ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ రంగాలను ప్రభావితం చేస్తుంది. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవకాశమిస్తుంది. ప్రపంచాన్ని కొత్తగా చూడటం ఎలాగో నేర్పుతుంది. హోటళ్లు, రవాణా, రిటైల్ షాపులు దీనివల్ల భారీగా లబ్ధి పొందుతాయి. అంతేకాదు.'క్రాస్ కల్చరల్ ఇంటరాక్షన్'- అంటే వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, నేపథ్యాలు ఉన్నవారి మధ్య బంధం బలపడేలా చేస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. పర్యాటకుల కోసం ఏర్పాటు చేసే రహదారులు, ఎయిర్‌పోర్టులు, తాగునీరు, పారిశుద్ధ్య సేవల అభివృద్ధి స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. నూతన పర్యాటక విధానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్త సమతుల్య అభివృద్ధి కోసం 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను గుర్తించాం అని జూపల్లి అన్నారు. టూరిజం కాంక్లేవ్, గ్లోబల్ సమ్మిట్ ద్వారా 22,324 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా సుమారు 90,000 ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం అన్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో 19.44 మీటర్ల అతిపెద్ద బతుకమ్మ, 1,354 మంది మహిళలతో నృత్యం ద్వారా రెండు గిన్నిస్ రికార్డులు సాధించి తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశామన్నారు. మిస్ వరల్డ్ వేడుకలు, గ్లోబల్ సమ్మిట్‌ల నిర్వహణతో తెలంగాణ పెట్టుబడులకే కాదు, వ్యాపారానికి, పర్యటనకు అత్యంత 'సురక్షితమైన రాష్ట్రం' అని నిరూపించాం అన్నారు. మన పండుగలు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఈ సంక్రాంతికి 'అతిథి దేవోభవ' అనే ఆత్మీయ సంస్కారంతో ఆతిథ్య రంగం సిద్ధంగా ఉందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ ఉత్సవంలో ఇండోనేషియా, ఆస్ట్రేలియా, కెనడా, శ్రీలంక, కంబోడియా, థాయిలాండ్, కొరియా, జపాన్, పోర్చుగల్, వియత్నాం, మలేషియా, ఇటలీ, స్విట్జర్లాండ్, అల్జీరియా, సింగపూర్, రష్యా, ఉక్రెయిన్ / ఫ్రాన్స్ వంటి 19 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ కైట్ ప్లయర్స్, అలాగే భారతదేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ కైట్ ప్లయర్స్ పాల్గొంటారు.

**రాత్రి వేళ ఆకాశంలో వెలుగులు విరజిమ్మే 'నైట్ ఫ్లయింగ్'కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణ కానుందని అన్నారు.**

తెలంగాణ స్థానిక సంస్కృతిని ప్రోత్సహించేలా రాష్ట్ర సాంప్రదాయ కళా రూపాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వేదిక వద్ద సుమారు 100 చేనేత, హస్తకళల స్టాల్స్, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల రుచులతో కూడిన 60 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కల్చర్ లాంగ్వేజ్ ఇండియన్ కనెక్షన్స్ సహకారంతో జరిగే ఈ ఉత్సవంలో ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి వచ్చి హైదరాబాద్ లో స్థిరపడిన వారు తమ ఇళ్లలో తయారు చేసిన 1,200 కంటే ఎక్కువ రకాల మిఠాయిలనుప్రదర్శిస్తారని అన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జనవరి 16 నుండి 18 వరకు నిర్వహించ బడుతుందన్నారు. ఐరోపా దేశాలకు నుంచి వచ్చే ప్రతినిధులతో అంతర్జాతీయ స్థాయి 15 బెలూన్లతో ప్రదర్శన. ఉదయం పూట హైదరాబాద్ శివార్లలో, సాయంత్రం వేళ పరేడ్ గ్రౌండ్స్‌లో 'నైట్ గ్లో బెలూన్స్' ప్రదర్శన ఉంటుందన్నారు. జనవరి 16 / 17 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలోఅత్యాధునిక డ్రోన్లు, మల్టీ-కలర్ ఎఇడి లైట్లు, గగనతల విన్యాసాలతో ఈ షో సాగనుంది. ఇది భారతీయ సాంస్కృతిక వారసత్వం నుండి ఆధునిక ఆవిష్కరణల వరకు సాగిన ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది. హైదరాబాద్ - సోమశిల - శ్రీశైలం సర్క్యూట్‌లో పూర్తిస్థాయి హెలీ టూరిజం సేవలు అందుబాటులోకి వస్తాయి. నాగార్జున సాగర్, సోమశిల, బస్వాపూర్ ప్రాంతాలను ప్రపంచ స్థాయి వెడ్డింగ్ డెస్టినేషన్లుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్‌గా మార్చడానికి ప్రత్యేక సొసైటీ స్థాపన చేస్తున్నామని అన్నారు. పర్యాటకుల భద్రత కోసం 'టూరిస్ట్ పోలీస్' అందుబాటులోకి వస్తుందన్నారు. పర్యాటకం అంటే కేవలం సందర్శన కాదు, అది ఒక అనుభూతి. అది మనల్ని మూసధోరణుల నుంచి బయటపడేలా చేసి, మానసిక వికాసానికి, ఉత్సాహానికి దోహదపడుతుంది. వారసత్వ కట్టడాల పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ మా ప్రభుత్వ బాధ్యత. మన పర్యాటకానికి యువత, టెక్కీలు, మీడియా, సెలబ్రిటీలు మరియు ఇన్‌ఫ్లుయెన్సర్లు రాయబారులుగా మారి... 'తెలంగాణ జరూర్ ఆనా' అంటే తెలంగాణకు తప్పక రండి అనే ఆత్మీయ పిలుపును ప్రపంచానికి చాటాలని కోరుతున్నట్లు వెల్లడించారు. పర్యాటకంపై అధికారులతో మంత్రి సమీక్షించి వివరాలు వెల్లడించారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**చెన్నూరు జనవరి 07 అక్షర కలం ప్రతినిధి:-**

చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు. బీజేపీ పార్టీ నుండి మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బత్తుల సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ రాజేష్ తో బుధవారం 200 మంది కి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే అయ్యాక చెన్నూరు నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తానని నన్ను గెలిపించారు. నియోజకవర్గంలో చాలా చోట్ల అభివృద్ధి పనులు జరిగాయి, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ, 50 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి పవర్ ప్లాంట్ లో నూతన 850 మెగా వాట్ల ప్లాంట్ కు భూమి పూజ, సింగరేణిలో 80 శాతం స్థానికులకే ఉద్యోగాలు వచ్చేలా చూస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని,




దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం, అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చామని, సర్పంచ్ లకు 20 లక్షల రూపాయల నిధులను మంజూరు, వారం రోజుల్లో ప్రొసీడింగ్ కాపీలు తీసుకొని గ్రామాల్లో అభివృద్ధి చేసుకోవాలని, మున్సిపాలిటీలో స్మశానవాటికలు లేక ఇబ్బందులు పడ్డారు. నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో స్మశానవాటికలు ఏర్పాటు చేస్తున్నామని, చెన్నూరు పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో అందరూ వ్యాపారాలు చేసుకోవాలని, చెన్నూరు పట్టణంలో అభివృద్ధి చేసి ఆదర్శ పట్టణంగా తీర్చి దిద్దడం, సుమారు 40 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరిగాయి. ప్రతీ కార్యకర్త మంచిగా పని చేసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను గెలిపించుకోవాలని, రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా చేశారు. కవిత సభలో మాట్లాడినప్పుడు మా అన్నా, మా బావలు రాష్ట్రాన్ని దోచుకున్నారని అన్నారు. కేసీఆర్ మహిళలను, రైతులను కోటీశ్వరులు చేస్తానని మోసం చేశాడు వాళ్ళు మాత్రం కోట్ల రూపాయలు సంపాదించుకున్నారు. జూబ్లీ హిల్స్ లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి, బీ ఆర్ ఎస్ కు బుద్ధి చెప్పడం జరిగిందని, ఎలెక్టోరల్ బాండ్స్ లో స్థానిక పార్టీలకు దేశంలోనే ఎక్కువ ఫండ్స్ తెచ్చుకున్నారు. కాంగ్రెస్ సంక్షమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన వారందరూ పార్టీ బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లాటిన్ అమెరికా దేశాల్లో గందరగోళం

## వెనిజువెలాపై దాడి చమురు కోసమే అన్న ప్రచారం

### గ్రీన్‌లాండ్ కోసం పావులు కదుపుతున్న ట్రంప్

**న్యూఢిల్లీ,**

వెనిజువెలాపై దాడి నేపథ్యంలో లాటిన్ అమెరికా దేశాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన పాలన నెలకొల్పే చర్యగా వర్ణించి జనాన్ని తప్పుదారి పట్టిస్తున్నాయి. వెనిజులాలో జరిగిన దుర్మార్గానికి అమెరికా, ఐరోపా, ఇతర అమెరికా అనుకూల దేశాల్లోని మీడియా అమెరికా చెప్పిన కట్టుకతలనే వల్లిస్తున్నాయి. వెనిజువెలాలో ప్రజాస్వామ్యం కోసం పోరాడిన మరియా కోరీనా మచాడోకు నోబెల్ బహుమతి వచ్చాక, అమెరికా ఇప్పుడు ఆమెతో చిలుక పలుకులు పలికిస్తున్నది. పశ్చిమ దేశాల మీడియాకు అవే వేదవాక్కులుగా చెబుతున్నది. వెనిజులా మాదక ద్రవ్యాల కేంద్రంగా ఉన్నట్లు అమెరికా సంస్థలు గత కొంతకాలంగా పాటపాడుతున్నాయి. డ్రగ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అడ్మినిస్ట్రేషన్ (డిఇఏ) తాజా నివేదికలో కూడా పేర్కొన్నది. అయితే ఐరాస వంద పేజీల నివేదికలో ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. అయినా సరే పశ్చిమ దేశాల మీడియాకు అవేవీ పట్టలేదు. మదురో నియంత అంటూ కథనాలు అందిస్తున్నాయి. నోబెల్ పురస్కారం అందుకున్న మచాడో ఎప్పటి నుంచో అక్కడ పోరాటం చేస్తున్నారు. దీనిని మాత్రమే సాకుగా చూపుతున్నారు. ఒకవేళ అదే నిజం అయితే అక్కడి పౌరులకే స్వేచ్ఛను ఎంచుకునే అవకాశం ఇవ్వాలి. మచాడో నాయకత్వాన్ని సమర్థించి ఉంటే ట్రంప్ పరపతి పెరిగేది. గత పాతిక సంవత్సరాలుగా వెనిజులా కొరకరాని కొయ్యగా తయారైంది. క్యూబా చమురు అవసరాలు తీరుస్తున్నది, పెద్ద మొత్తంలో చైనాకు సరఫరా చేస్తున్నది, ఒక్క వీటికే కాదు, ఎవరు వస్తే వారికి విక్రయిస్తున్నది. మన దేశం 2024లో 140 కోట్ల డాలర్ల మేర చమురు దిగుమతి చేసుకుంది. ట్రంప్ బెదిరించటంతో 2025లో 81 శాతం తగ్గించింది. ఏతావాతా చూస్తే అక్కడి చమురు నిక్షేపాలను తన గుప్పిట పెట్టుకునే ఎత్తుగడతోనే ట్రంప్ దాడికి తెగించాడు. నిజానికి ప్రపంచం మొత్తానికి సరఫరా చేయగలిగేంత నిల్వలు వెనిజెవెలాలో ఉన్నాయి. వీటిని సద్వినియోగం చేసుకుని, వ్యాపారం చేసివుంటే వెనిజులా గల్ఫ్ దేశాలను మించి ఆర్థికంగా ఎదిగేది. అయితే అక్కడి కమ్యూనిస్టులు దీనిని అడ్డుకోవడంతో దుర్భర పరిస్తితి ఏర్పడింది. ప్రజలు వసలపోయే వరకు వచ్చింది. చావెజ్ వచ్చాక ఈ దుస్థితి ఏర్పడింది. భద్రతా మండలిలో ఒక శాశ్వత రాజ్యంగా ఉండి మరో సర్వసత్తాక దేశ అధ్యక్షుడిని కిడ్నాప్ చేసిందంటే ఐరాస ఉండీ లేనట్లే. తాను భాగస్వామిగా ఉండి నెలకొల్పిన అనేక సంస్థలు అనివార్యమై తనకే అడ్డుపడు తుండటంతో క్రమంగా అమెరికా వాటిని దెబ్బతీస్తున్నది.



వెనిజులాను ఆక్రమించటం ప్రపంచ బలహీనతకు చిహ్నంగా చూడాలి. రష్యాను శాసించలేదని ఉక్రెయిన్ సంక్షోభం వెల్లడించింది. చైనా మిలిటరీ రీత్యా కూడా బలపడుతున్నది. ఈ రెండూ కలసి వాషింగ్టన్‌ను సవాలు చేస్తున్నాయి. మెరికా ఎత్తుగడల గురించి రకరకాల అభిప్రాయాలు వెలువడుతున్నాయి. మదురోను పట్టుకోవటం కాదని, అసలు లక్ష్యం చైనా అన్నది వాటిలో ఒకటి. చైనాను దెబ్బ తీసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, చిప్స్ అందకుండా ఇప్పటికే ఒక వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ప్రపంచంలో చమురు దిగుమతి చేసుకొనే దేశాలలో చైనా అగ్రస్థానంలో ఉంది. వెనిజులా ఒక ప్రధాన సరఫరాదారు, అక్కడ చైనా పెట్టుబడులు కూడా ఉన్నాయి. అక్కడి చమురును స్వాధీనం చేసుకుంటే చైనాకు సరఫరా నిలిపివేయవచ్చు. మరో ప్రధాన సరఫరాదారు ఇరాన్ మీద కూడా మిలిటరీ చర్య ద్వారా దాన్ని ఆక్రమించుకొనేందుకు అమెరికా చూస్తున్నది. ఇదే సమయంలో మరో ప్రధాన వనరుగా ఉన్న రష్యాను కూడా చైనా నుంచి దూరం చేయాలనే ఎత్తుగడ ఉంది. దానిలో భాగంగానే ఉక్రెయిన్‌లో కోరిన ప్రాంతాలను అప్పగించేందుకు కూడా సిద్ధపడుతున్నట్లు ట్రంప్ తీరుతెన్నులు ఉన్నాయి. అమెరికా చెలగాటం తమకు ప్రాణగండంగా ఐరోపా భావిస్తే ప్రపంచ రాజకీయాలే మరో మలుపు తిరుగుతాయి. మొత్తం మీద చెప్పాలంటే చైనాకు చమురు దొరక్కుండా చేయాలనే ఎత్తుగడలో అమెరికా ఉందని, వెనిజెలాపై దాడితో స్పష్టం అవుతోంది. భారత్ మీద తాను ఆగ్రహంగా ఉన్నట్లు వారికి తెలుసని ఈ సందర్భంగా ట్రంప్ చేసిన ప్రకటన నరేంద్ర మోడీని మరింతగా ఇరకాటంలోకి నెట్టింది. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌ను తానే ఆపివేయించానని పదే పదే చెప్పిన ట్రంప్ వాణిజ్య ఒప్పందం గురించి ఇంకా పట్టుబడుతూనే ఉన్నాడు. ఒకవైపు పాకిస్తాన్, మరో వైపు నుంచి బంగ్లాదేశ్‌ను మన మీదకు ఉసిగొల్పుతున్నాడు. అమెరికా ఒక దేశాధ్యక్షుడిని పదవి నుంచి కూల్చివేయటం నికోలస్ మదురోతోనే ప్రారంభం కాలేదు. ఇదే ఆఖరిదీ కాబోదు. ఇలాంటివి ఎన్నో ఉదాహరణలు మన ముందున్నాయి. ప్రస్తుతం ప్రపంచంలో అస్థిర పరిస్థితి రోజు రోజుకూ పెరుగుతున్నట్లుగా ఉంది. ఉక్రెయిన్, పాలస్తీనాలోని గాజా, వెస్ట్ బ్యాంక్, కాంగో, సూడాన్‌లో దాడులు, అంతర్యుద్ధాలు, రష్యా, ఇరాన్, వెనిజులా లపై ఆంక్షలు, ఐరాస ప్రసంగాల వేదికగా మారి చేష్టలుడిగి చూస్తున్నదిగా మారటం, సోవియట్‌తో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తరువాత అమెరికా అనేక దేశాల మీద దాడులకు పూనుకోవటం, సిరియా, లిబియాల్లో జోక్యం, గాజాలో ఇజ్రాయిల్ మారణకాండకు మద్దతు, ఇరాన్‌పై దాడి, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లో పరాభవం. మొత్తం మీద ప్రపంచంలో విలువైన వనరులను చేజిక్కించుకొనేందుకు అడ్డగోలు చర్యలకు పాల్పడుతున్న అమెరికా తీరు ఇటీవలి కాలంలో మరింతగా ప్రపంచానికి తేటతెల్లమైంది.

## గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనానికి ఎత్తుగడలు

### పావులు కదుపుతున్న ట్రంప్

**వాషింగ్టన్**

వెనిజులా అధ్యక్షుడు మదురోను నిర్బంధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు అవసరమైన ఎంపికలపై అధ్యక్షుడు ట్రంప్, ఆయన బృందం చర్చిస్తోందని వైట్‌హౌస్ మంగళవారం ప్రకటించింది. లక్ష్యాన్ని సాధించేందుకు 'మిలటరీ'ని ప్రయోగించడాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను అడ్డుకునేందుకు గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవడం అమెరికా జాతీయ భద్రతా ప్రాధాన్యతగా ట్రంప్ భావిస్తున్నారని జాతీయ మీడియా ప్రశ్నలకు ప్రతిస్పందనగా వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది. గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునే మార్గాల గురించి ఓవల్ కార్యాలయంలో చర్చలు కొనసాగుతున్నాయని మరియు సలహాదారులు వివిధ మార్గాలపై చర్చిస్తున్నారని అమెరికా సీనియర్ అధికారి తెలిపారు. గ్రీన్‌ల్యాండ్‌కు మద్దతుగా నాటో నేతలు చేసిన ప్రకటనలపై ట్రంప్ భయపడటం లేదని అన్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా కొనుగోలు చేయడం లేదా ఆ భూభాగంతో స్వేచ్ఛా అనుబంధ ఒప్పందం (సిఒఎఫ్ఎ) ఏర్పరుచుకోవడం కూడా ఉందని పేరు వెల్లడించేందుకు నిరాకరించిన ఒక అధికారి తెలిపారు. సిఒఎఫ్ఐ ఒప్పందం గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికాలో భాగం చేయాలనే ట్రంప్ లక్ష్యాన్ని నెరవేరుస్తుందని అన్నారు. వెనిజులా అధ్యక్షుడు మదురోను నిర్బంధించిన అనంతరం గ్రీన్‌ల్యాండ్‌పై సుమారు రెండు నెలల్లో నిర్ణయం ప్రకటిస్తానని ట్రంప్ ఆదివారం వెల్లడించిన సంగతి తెలిసిందే.

## ఫిబ్రవరి1న బడ్జెట్‌పై సందిగ్ధం

### ఆదివార ంకావడంతో కొంత చర్చ

### త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం

**న్యూఢిల్లీ,**

పార్లమెంట్ బడ్జె సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే బడ్జెట్ ప్రతిపాదనలను ఫిబ్రవరి1న ప్రవేశ పెడతారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం రావడంతో అదే రోజు ప్రవేశపెడతారా? అనే చర్చ జరుగుతోంది. అలా కానట్లయితే 2న ప్రవేశ పెట్టే అవకాశం కూడా ఉంటుంది. అయితే దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. వారాంతాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టడం కొత్తేమీ కాదు. తొలిసారిగా 2016లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వార్షిక బడ్జెట్‌ను ఆదివారమే ప్రవేశపెట్టారు. ఆ తరువాత 2025లోనూబడ్జెట్‌ను




నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టారు. 2020లో కరోనా సమయంలోనూ, అంతకు ముందు 2012 మే 13న ఆదివారం పార్లమెంట్ సమావేశం జరిగింది. ఈ లెక్కన పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదు. గతంలో కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరిరోజున సమర్పించేవారు. దీనివల్ల బడ్జెట్ ఆమోద పక్రియ ఆలస్యమయ్యేది. దీంతో కొత్త ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి ప్రభుత్వ ఖర్చుల కోసం కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులను ఉపసంహరించు కునేందుకు వీలుగా పార్లమెంట్ 'ఓట్ ఆన్ అకౌంట్'ను ఆమోదిం చాల్సి వచ్చేది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు శాఖాపరమైన డిమాండ్లను వివరంగా పరిశీలించిన తరువాత, మిగిలిన సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను ఆమెదించే వారు. ఇది తీవ్ర జాప్యాలకు దారితీస్తుండ టంతో.. దీన్ని నివారించేందుకు 2017లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీనివల్ల ఏప్రిల్ 1న ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే అంటే మార్చి 31లోపే బడ్జెట్ ఆమోద పక్రియ పూర్తి చేయడానికి పార్లమెంటుకు తగినంత సమయం లభిస్తుంది. ఈక ÷-రమంలో ఈ యేడాది కూడా ఫిబ్రవరి 1ననే బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి అభ్యంతరం ఉండకపోవచ్చు. ఇకపోతే ఇప్పటికే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడస్జెట్ కసరత్తు మొదలు పెట్టారు. వివిధ శాఖలనుంచి నివేదికలు తెప్పించుకున్నారు.

## భోగాపురం పూర్తి చేసిన ఘనత బాబుదే

### అన్ని పనులు దగ్గరుండి చేయించిన చంద్రబాబు

### వైకాపా పాత్ర కించిత్తు కూడా లేదన్న పట్టాభి

**అమరావతి,**

భోగాపురం విమానాశ్రయానికి అనుమతులు తీసుకుని రావడంతో పాటు, పూర్తి చేసిన ఘనత సిఎం చంద్రబాబుకు దక్కుతుందని తెదేపా నేత పట్టాభిరామ్ అన్నారు. పట్టుదలతో విమానాశ్రయం పూర్తి చేయించిన చంద్రబాబు అభినదనీయుడన్నారు. అయితే దీనికి అనుమతులు తెచ్చామంటూ వైకాపా అవాస్తవాలు ప్రచారం చేస్తోందని పట్టాభిరామ్ అన్నారు. 2016లోనే సైట్ క్లియరెన్స్ అనుమతులను సీఎం చంద్రబాబు సాధించారని చెప్పారు. భూసేకరణతో పాటు రైతులకు నష్టం జరగకుండా జీవో ఇచ్చారన్నారు. విమానాశ్రయానికి చంద్రబాబే అంకురార్పణ చేశారని వివరించారు. భోగాపురం విమానాశ్రయంపై పట్టాభి ప్రజెంటేషన్ ఇచ్చారు. భోగాపురం విమానాశ్రయానికి చంద్రబాబు ఎస్‌పీవీ ఏర్పాటుచేశారు. దీనికోసం అధికారులను నియమించారు. చంద్రబాబు క్రెడిట్ చోరీ చేస్తున్నట్లు వైకాపా పేటీఎం బ్యాచ్‌లు ఆరోపిస్తున్నాయి. వైకాపా పాత్ర ఇక్కడ ఏమీ లేకపోయినా తామే చేసినట్లు చెప్పుకొంటున్నారు. విమానాశ్రయం నిర్మాణాన్ని అడ్డుకుంటామని పార్టీ నేతలు గతంలో వ్యాఖ్యానించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు క్రెడిట్ చంద్రబాబుకే దక్కుతుంది. ఈ ప్రాజెక్టు వేగవంతానికి 2017లోనే స్టీరింగ్ కమిటీ ఏర్పాటైంది. కీలకమైన పర్యావరణ అనుమతులు తీసుకొచ్చాం' అని పట్టాభి వివరించారు.

## ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఏపీ కీలక మైలురాయి

**అమరావతి,**

:ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఏపీ కీలక మైలురాయి సాధించిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విశాఖపట్నం రిఫైనరీ ఆధునికీకరణ ప్రాజెక్టు లో కొత్త రెసిడ్యూ అప్‌గ్రెడేషన్ సదుపాయం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మూడు రియాక్టర్లలో ఒకటిగా ఏర్పాటు అయిందని వెల్లడించారు. ప్రాంతీయ ఇంధన అవసరాలకు ఇది సమగ్ర పరిష్కారమని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మరింత ఊతమిస్తోందని తెలిపారు. దేశ ఇంధన భద్రత బలోపేతమే లక్ష్యంగా పని చేస్తోందని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి, నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తూర్పు తీర ప్రాంతం ప్రపంచస్థాయి ర్గి÷ల్గ÷నింగ్ హబ్‌గా అవతరించనుందని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'వేదికగా కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి పెట్టిన ట్వీట్‌ను రీట్వీట్ పెట్టారు సీఎం చంద్రబాబు.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత కూటమిదే

### ప్రచారం చేసుకోవడం వైకాపాకు అలవాటే

### మండిపడ్డ ఎపి బిజెపి చీఫ్ పివిఎన్‌వి మాధవ్

**విశాఖపట్నం**

భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత కూటమి ప్రభుత్వ విజయమని, ఈ ఘనత తమదేనంటూ ప్రచారం చేస్తున్న వైసీపీపై ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ మండిపడ్డారు. ఏ పనీచేయని వైకాపాకు ఇలాంటి ప్రచారాలు చేసుకోవడం అలవాటేనన్నారు. మంగళవారం విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత నూటికి నూరు శాతం కూటమిదేనని ఆయన స్పష్టం చేశారు. అందులో ఏ మాత్రం సందేహం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అరాచకం సృష్టించి.. సంపద లేకుండా చేశారని మండిపడ్డారు. ఇప్పుడన్నీ తామే చేశామని వైసీపీ నేతలు చెబుతారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. భోగాపురం ఏయిర్‌పోర్టు వల్ల మంచి జరుగుతుందని.. దీనిని స్వాగతించాలని వైసీపీ నేతలను తాను కోరుతున్నామని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల నీటి ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల వాటా సమస్యలు పరిష్కరించుకోవడానికి ట్రిబ్యునల్స్ ఉన్నాయని గుర్తు చేశారు. బచావత్ ట్రైబునల్ కూడా సమావేశమైందన్నారు. ఏదైనా రాష్ట్రాల్లో నీటి సమస్యలు, అభ్యంతరాలు ఉంటే.. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు చెబుతారని వివరించారు. ఆ సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఏపీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా కొన్ని కొత్త ప్రాజెక్టులను ప్రకటించిందన్నారు. అలాగే పాత ప్రాజెక్టులను పూర్తి చేసుకొని ముందుకు వెళ్తోందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు కెనాల్ పూర్తి చేసి.. కుప్పం వరకు నీళ్ల అందిస్తామని ఈ సందర్భంగా బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ప్రకటించారు. త్వరలోనే పురుషోత్తపట్నం పూర్తి స్థాయి పనులు ప్రారంభమవుతాయని.. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. ప్రాజెక్టులన్నీ పూర్తయితే.. ఏపీ సమగ్రాభివృద్ధి శరవేగంగా జరుగుతుందని రాష్ట్ర బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## రేషన్ షాపుల ద్వారా గోధుమపిండి పంపిణీ

### ప్రారంభించిన పౌరసరఫరాలశాఖ ఎండీ ఢిల్లీ రావు

**విజయవాడ,**

:రేషన్ దుకాణాల ద్వారా గురువారం నుంచి ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోధుమపిండి పంపిణీని ప్రారంభించింది. ఈ మేరకు ఈ పంపిణీ కార్యక్రమాన్ని పౌరసరఫరాలశాఖ ఎండీ ఢిల్లీ రావు, కలెక్టర్ కలెక్టర్ లక్ష్మీశా, జాయింట్ కలెక్టర్ ఇలాక్కియా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు ఢిల్లీ రావు. నేటి నుంచి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అదనంగా నిత్యావసర వస్తువులు అందజేస్తున్నామని తెలిపారు. బియ్యం, పంచదారతో పాటు, గోధుమపిండి, జొన్నలు కూడా ఇస్తున్నామని వెల్లడించారు. ఇటీవల సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించినప్పుడు ప్రజలకు నాణ్యమైన గోధుంపిండి తక్కువ ధరకు ఇవ్వాలని సూచించారని ప్రస్తావించారు. తమ ఉన్నతాధికారులు ఎఫ్‌సీఐతో కో ఆర్డినేట్ చేసుకుని 1850 టన్నుల గోధుమపిండి ప్రతి నెలా వచ్చేలా మాట్లాడారని తెలిపారు. మంచి ప్యాకింగ్‌తో చక్కీ గోధుమపిండిని ప్రజలకు కిలో రూ. 20లకే అందజేస్తున్నామని వెల్లడించారు. ప్రతి శాంపిల్‌ను తమ క్వాలిటీ వింగ్ పరిశీలించిన తర్వాతే ప్యాకింగ్ చేయించారని చెప్పుకొచ్చారు. 17లక్షల కార్డు హోల్డర్స్‌కు ఇచ్చేందుకు ఇప్పుడు స్టాకు ఉందని తెలిపారు. జిల్లా కేంద్రాలతో పాటు, ఆ తర్వాత ఇతర ప్రాంతాల్లో కూడా ఈ గోధుమపండి అందజేస్తామని వివరించారు. ఇప్పుడు ఆరు జిల్లాల్లో అమలు చేస్తున్నామని, వచ్చే నెల మరో రెండు జిల్లాల్లో అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఢిల్లీ రావు సూచించారు.రేషన్ షాపుల ద్వారా ప్రజలకు ఈరోజు నుంచి చక్కీ గోధుమపిండి పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు. పిల్లలు, వృద్ధులకు మంచి న్యూట్రిషన్ ఫుడ్‌గా ఇది బాగా ఉపయోగపడుతుందని వెల్లడించారు. హెల్తీ గోధుమపిండితో ఆరోగ్యం కూడా బాగుంటుందని కలెక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు సరికాదు

### ప్రపంచంలో తెలుగుజాతి నంబర్ వన్‌గా ఉండాలి

### ఎన్టీఆర్ వచ్చాకనే ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు రాక

### కాళేశ్వరం కట్టినా తాము అడ్డుచెప్పలేదు


### వృథా జలాలనలు ఉపయోగిస్తేనే మేలు

### కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు నేనే పూర్తి చేశా

### ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు వెల్లడి

**గుంటూరు,**

తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలని వ్యాఖ్యానించారు. దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలంటే... మనలో ఐకమత్యంగా ఉండాలని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలు ఉన్నా... తెలుగే మాతృభాష అని తెలిపారు. రెండు రాష్ట్రాలు కలిసి ఉంటే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ సీఎం అయ్యాకే... సాగర్ జలాలను ఉపయోగించుకునేలా ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు తెచ్చారని ప్రస్తావించారు. సోమవారం గుంటూరు జిల్లాలో జరిగిన తెలుగు మహాసభ లో పాల్గొని ప్రసంగించారు సీఎం చంద్రబాబు. కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను తాను పూర్తి చేశానని స్పష్టం చేశారు. కృష్ణా డెల్టా మోడరైజేషన్ పేరుతో నీటిని పొదుపు చేసి... ఆ నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశామని వెల్లడించారు. గోదావరి నదిపై గుత్ప, అలీసాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టామని వివరించారు. ఆంధ్ర ప్రాంతంలో చాగల్‌నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తీసుకువచ్చామని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరిచ్చామని అన్నారు. విభజన తర్వాత కేంద్ర ప్రభుత్వం పోలవరానికి ప్రత్యేక నిధులు ఇచ్చిందని వివరించారు, ప్రత్యేక చట్టం రూపొందించిందని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. గతేడాది సుమారు కృష్ణా, గోదావరి నదుల నుంచి 6,282 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నీళ్లు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. గోదావరి నీళ్లను తెలంగాణ వాడుకున్నా తాను ఏనాడు అడ్డు చెప్పలేదని స్పష్టం చేశారు. విభజన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా అభ్యంతరం చెప్పలేదని అన్నారు. ప్రతి ఏడాది గోదావరి నుంచి సముద్రంలోకి మూడువేల టీఎంసీల నీళ్లు వృథాగా పోతున్నాయని చెప్పుకొచ్చారు. కృష్ణా-గోదావరి నదులు అనుసంధానం జరుగుతుందని వెల్లడించారు. ఏపీలోని నదులన్నింటినీ అనుసంధానించాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని అన్నారు. ఇది రాజకీయ వేదిక కాదు కాబట్టి... అన్ని మాట్లాడటం లేదని అన్నారు..ఐక్యత గురించే తాను మాట్లాడతానని చెప్పుకొచ్చారు. నీటి విషయంలోనైనా, సహకారం విషయంలోనైనా తెలుగువారంతా కలిసి ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినప్పుడు తాను అడ్డుపడలేదని అన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు.. సమైక్యత అవసరమని చెప్పుకొచ్చారు. నీటి విషయంతో పాటు ఇతర అంశాల్లో తెలుగువారు కలిసే ఉండాలని సూచించారు. గంగా-కావేరి కలవాలని.. దేశంలో నీటి సమస్య పూర్తిగా తీరాలని.. అదే తన కోరిక అని చెప్పుకొచ్చారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానం కావాలని అన్నారు. గోదావరి నీటిని తెలంగాణ వాడుకుంటే ఎప్పుడూ అడ్డుచెప్పలేదని వ్యాఖ్యానించారు. కృష్ణా డెల్టా అభివృద్ధి పేరుతో నీటిని తెలంగాణకు అందించామని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో తన హయాంలో.. తెలంగాణలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# రాజకీయ అవినీతికి శిక్ష ఏదీ ?

**రాజకీయ అవినీతికి శిక్షలు లేకుండా పోయాయి. విచారణలు ఏళ్లకు ఏళ్లు సాగుతుంటాయి. ఆధారాలు ఉండవు. ఉన్నా వాటిని మాయం చేస్తారు. భారతదేశంలో రాజకీయ అవినీతి కారణంగా రాజకీయ పార్టీలు ఆడిందే ఆటగా సాగుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే విభజన తరవాత ఉమ్మడి ఎపి నష్టపోయినంతగా గతంలో ఏ రాష్ట్రం కూడా నష్టపోలేదు. ఈ విభజన కేవలం కెసిఆర్ కుటుంబాన్ని, జగన్ కుటుంబాన్ని మాత్రమే కోటీశ్వరులను చేసింది. విభజనతో తెలంగాణ దగాపడ్డదన్నది ముమ్మాటికీ నిజం. ఉద్యమకారుల ముసుగులో నాటి పాలకులు వ్యూహాత్మకంగా ప్రజలను నమ్మించి మోసం చేశారు. ఈ క్రమంలో అప్పలు చేసి రెండు రాష్ట్రాలను అప్పల ఊబిలోకి నెట్టారు. బంగారు తెలంగాణ, ధనిక తెలంగాణ అంటూ కెసిఆర్ తడిబట్టతో గొంతు కోశారు. వీరి నేరాలను రుజువు చేసేదెవరు? ఎందుకంటే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో రెండేళ్లయినా కెసిఆర్ అవినీతిపై విచారణ జరగడం లేదు. ఏ కేసులోనూ అవినీతిని రుజువు చేసే చర్యలు చేపట్టలేదు. అలాగే చంద్రబాబు నాయుడు కూడా జగన్ అవినీతి వ్యవహమారాలపై మాట్లాడడం లేదు. విచారణలు జరగడం లేదు. జగన్‌ను తిట్టిపోయ డమే తప్ప చేసిదేమీ లేదు. దీనిని బట్టి రాజకీయ పార్టీలు అవగాహనతో ఉంటున్నాయన్న అనుమానం ప్రజల్లో ఉంది.**

అయితే తాజాగా కవిత తన సొంత కుటుంబం పైనా, బిఆర్ఎస్ వ్యవహారాల పైనా చేసిన ఆరోపణలు పరిశీలిస్తే.. గత పదేళ్లుగా ప్రజలు ఇవే అంశాలపై చర్చించారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఎంతగా నష్టపోయామో కుమిలిపోయారు. అందుకే కెసిఆర్‌ను ఓడించి సంబుర పడ్డారు. అయితే ఇప్పుడ చెబుతున్న విషయాలపై ఆనాడు కవిత వేటికీ స్పందించలేదు. లక్షల కోట్లకు కెసిఆర్ కుటుంబం, ఆయన అనుచరులు, ఆనాటి మంత్రులు, ఇలా అంతా పడగలెత్తారు. కానీఒక్కటంటే ఒక్కటి కూడా బయటకు రాలేదు. ఓ ఉద్యోగి వేయి రూపాయలు లంచం తీసుకుంటే పట్టుకుంటున్న పోలీసులు కూడా వారిని పట్టుకునే ప్రయత్నం చేయడం లేదు. దీనిపై కేంద్రం కూడా నాలుగు రాళ్లు వేసి ఊరుకుంటుందే తప్ప పట్టించుకోవడం లేదు. ఇలా ఏళ్లుగా అవినీతి కేసుల నుంచి రాజకీయ పార్టీల నేతలు సమర్థంగా తప్పించుకుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసే ఇందుకు పెద్ద ఉదాహరణ. తాజాగా కెసిఆర్ తనయ కవిత ఇప్పుడు సంచలన ఆరోపణలు చేశారు. ఎంతగా అవినీతి జరిగిందో తెలియచేశారు. తండ్రి, బావ అన్నలతో పాటు ఆనాటి మంత్రులు ఎవరెవరు ఎంతగా మేశారో చెప్పారు. వీటి ఆధారంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. దీనిపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు కూడా స్పందించి, చర్యలకు డిమాండ్ చేశారు. ఇప్పుడు నిజాయితీ నిరూపించుకోవాల్సిన బాధయత సిఎం రేవంత్‌పై ఉంది. అవినీతి పట్ల ఆచన వైఖరి ఏంటన్నది తెలియాలి. తెలంగాణ వచ్చాక మంచి జరుగుతుందని ప్రజలకు ఆశ ఉండేదని, కానీ, వారి ఆశలన్నింటినీ పదేళ్ల కాలంలో అడియాసలు చేశారని కవిత స్వయంగా ప్రకటించారు. ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వలేదు సరికదా.. తెలంగాణ కోసం పోరాడిన లక్షలాదిమంది ఉద్యమకారులకు గౌరవం కూడా దక్కలేదు. చివరికి, అమర వీరుల స్మారక స్తూపం, అంబేద్కర్ విగ్రహం నిర్మాణంలోనూ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తరవాత ఆమె తరచూ అవినీతిపై ఆరోపణలు చేస్తూ వచ్చారు. తనది ఆత్మగౌరవ పోరాటమని, ఆస్తుల పంచాయితీ కాదని అంటోంది. అయితే ఆస్తుల పంచాయితీ అని ఇప్పుడు స్పష్టంగా తేలిపోయింది. ఎందుకంటే లక్షల కోట్ల అవినీతి సొమ్మును దాచుకుని తనకు వాటా ఇవ్వలేన్న బాధతోనే ఆమె బయటకు వచ్చారు. లేదా ఆస్తి అడిగతే గెంటివుంటారు. ఈ రెంటిలో ఏదో ఒకటి అయివుంటుంది. అందుకే ఆమె బాధను మింగలేక తన తండ్రి కేసీఆర్‌పైనా, ఆయన పాలనపైనా తీవ్ర ఆరోపణలు చేశారు. కొద్ది రోజులుగా తనలో దాచుకున్న ఆక్రోశాన్ని వెళ్లగక్కుతూ భావోద్వేగానికి గురయ్యారు. కొత్తగా వచ్చినవాళ్లు, ఉద్యమంతో సంబంధం లేని వాళ్లు సైతం తెలంగాణ ఉద్యమంలో తన పాత్ర ఏమిటని ప్రశ్నిస్తున్నారని, అందుకే ఈ విషయాలు చెబుతున్నానని కవిత వ్యాఖ్యానించారు. ఇక కాళేశ్వరం కెసిఆర్ ఎటిఎంగా మారిందని స్వయంగా ప్రధాని మోడీ, అమిత్ షాలు పదేపదే ఆరోపించారు పదేళ్లలో రూ.1.89 లక్షల కోట్లు ఖర్చు చేసి 14 లక్షల ఎకరాలకే నీళ్లు ఇచ్చారని, అవే డబ్బులతో 25 లక్షలమంది పేదలకు ఇళ్లు ఇవ్వవచ్చునని తాజాగా కవిత కూడా వ్యాఖ్యానించారు. ఉద్యమకారుల సమస్యలు కేసీఆర్‌కు చేరకుండా అడ్డుగోడ కట్టారని విమర్శించిన కవిత ఆనాడు తానూ ఓ సిఎం కూతురుగా, ఎంపిగా ఉన్నానన్న విషయం మరచి పోయారు. ఈ విషయాలన్నీ ఆనాడే అంతర్గతంగా అయినా లేవనెత్తి ఉంటే వాటికి విలువ ఉండేది. తెలంగాణలో అవినీతి లేని పారదర్శక విధానాన్ని చూడాలనుకున్నామని, కానీ జరగలేదని కవిత వ్యాఖ్యానించారు. అంటే కెసిఆర్ అవినీతి పాలన నిజమే అని కవత చెప్పేశారు. పారదర్శకత అన్నది ముసుగు అన్నది కూడా తేలిపోయింది. పార్టీలో, ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని కవిత వెల్లడించారు. కొంతమంది ప్రజా ప్రతినిధులు చేస్తున్న అవినీతిని



అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు లేవని వివరించారు. అమరజ్యోతి, సచివాలయం, అంబేద్కర్ విగ్రహం, కలెక్టరేట్ల నిర్మాణంలో అవినీతి జరిగింది. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. 1969 ఉద్యమకారులనూ గుర్తించలేదు. నీళ్లు, నిధులు, నియామకాల ట్యాగ్‌లైన్‌కు గండికొట్టేశారు. ఇసుక దందాల కారణంగా నేరెళ్ల లాంటి దురాగతాలు జరిగాయని, అయినా అప్పట్లో చర్యలు తీసుకోలేదని తెలిపారు. తెలంగాణ వచ్చాక కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయకపోగా పెంచి పోషించారని తప్పుబట్టారు. ధర్నా చౌక్‌ను తీసేయాలని నిర్ణయించినప్పుడు తాను వ్యతిరేకించానని, తెలంగాణ వచ్చాక ధర్నా చౌక్ ఎందుకని.. అన్ని సమస్యలనూ పరిష్కరిస్తామని కేసీఆర్ చెప్పారని, కానీ, అవేవీ అమలు కాలేదని తప్పుబట్టారు. మొత్తంగా కవిత తను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉండాలి. తన వద్ద ఉన్న ఆధారాలను ప్రభుత్వానికి లేదా విచారణకు సమర్పించాలి. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై గళమెత్తాలి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బాధలు పోతాయన్న వాదనలు తప్పని తేలింది. ఆంధ్రావాళ్లను అన్యాయంగా నిందించిన తెలంగాణ ఉద్యమకారులు ఇప్పుడు కళ్లు తెరవాలి. అసలు ద్రోహులు తెలంగాణ వారే అని గుర్తించి మరో ఉద్యమానికి సిద్ధం కావాలి.

# ఖమ్మంలో బీ. ఆర్ ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ..

## సీఎం రేవంత్ రెడ్డి,- మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో చేరిక

**అక్షర కలం/ ఖమ్మం నగరం:**

మంత్రి తుమ్మల సమర్ధ నాయకత్వంలో పనిచేసేందుకు కాంగ్రెస్ గూటికి 8 మంది కార్పొరేటర్లు.సోమవారం నాడు పీసీసీ అధ్యక్షుడు సమక్షంలో ఐదుగురు కార్పొరేటర్లు చేరిక.నేడు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ముగ్గురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిక మంత్రి తుమ్మల మరియు కార్పొరేటర్లను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి బీ.ఆర్.ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు కార్పొరేటర్లు మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో మంత్రి తుమ్మల వెంట వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు.
33 వ డివిజన్ కార్పొరేటర్ తోట ఉమారాణి వీరభద్రం 34 వ డివిజన్ కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి ఉపేందర్ 17 వ





డివిజన్ కార్పొరేటర్ ధనియాల రాధ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మరియు కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.

**.ఖమ్మం అభివృద్ధి పరుగులు పెట్టాలి...సీఎం రేవంత్**



ఖమ్మం నగర అభివృద్ధి ఇక పరుగులు పెట్టాలని మంత్రి తుమ్మల అభివృద్ధి బాటలో కార్పొరేటర్లు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

**.బీ.ఆర్.ఎస్ పార్టీకి బిగ్ షాక్**

రెండు రోజుల వ్యవధిలో బీ ఆర్.ఎస్ పార్టీ నుంచి 8 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ గూటికి చేరారు.సోమవారం నాడు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరగా బుధవారం నాడు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ముగ్గురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.పాత కొత్త కార్పొరేటర్లు అందరూ మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసారు.ఖమ్మం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్లు విజ్ఞప్తి చేయగా మంత్రి తుమ్మల నాయకత్వంలో ఖమ్మం నగరం మోడల్ గా అభివృద్ధి చెందుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షంచారు. సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు.

# అట్టహాసంగా ప్రారంభమైన 69వ జాతీయస్థాయి అండర్ 17 బాలుర కబడ్డీ పోటీలు

## క్రీడల్లో గెలుపుఉఓటములు సహజం, క్రీడా స్ఫూర్తే ముఖ్యం : మంత్రి వాకాటి శ్రీహరి

## గెలుపులో ఆనందాన్ని, ఓటమిలో పాఠాలను జీవితానికి మార్గదర్శకంగా చేసుకోవాలి : మంత్రి సీతక్క

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 7**

69వ జాతీయస్థాయి అండర్ఉ17 బాలుర కబడ్డీ పోటీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, కంది చారిటబుల్ ట్రస్ట్, మౌర్య టెక్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ జాతీయస్థాయి క్రీడా పోటీలను రాష్ట్ర పశుసంవర్ధక, పాడి అభివృద్ధి ఉ మత్స్య, క్రీడలు ఉ యువజన సేవల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, పంచాయతీరాజ్ ఉ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా ఉ శిశు సంక్షమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం ఐటిడిఏ పీఓ రాహుల్ తదితరులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి జిల్లాకు విచ్చేసిన మంత్రులు వాకాటి శ్రీహరి, ధనసరి అనసూయలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఘన స్వాగతం పలికారు. అనంతరం మణుగూరు ప్రధాన కూడలి నుంచి సీఎం టార్చ్ ర్యాలీని మంత్రి వాకాటి శ్రీహరి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, యువకులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ పతాకాన్ని మంత్రులు ఆవిష్కరించారు. జాతీయ కమిటీ పోటీల సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన అందరి ని ఆకట్టుకుంది.అనంతరం బెలూన్లను గాలిలోకి వదిలి జాతీయ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను ఉద్దేశించి "ఈస్ట్ ఆర్ వెస్ట్ ఉ ఇండియా ఇస్ ది బెస్ట్, ఈస్ట్ ఆర్ వెస్ట్ ఉ బయ్యారం ఇస్ ది బెస్ట్, భారత్ మాతాకీ జై" అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ క్రీడా సంభరం చూస్తే సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చినట్లుగా ఉందన్నారు. కబడ్డీ అనేది మన దేశంలోనే పుట్టిన సంప్రదాయ క్రీడ అని, మన మట్టిలో పుట్టిన ఈ ఆటలు మన సంస్కృతి, సువాసనను ప్రపంచానికి చాటుతాయని అన్నారు. కబడ్డీ చెమటతో, శ్రమతో ఆడే క్రీడ అని, గెలుపుఉఓటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. దేశ చరిత్రలో తొలిసారిగా మారుమూల గిరిజన ప్రాంతమైన ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం గర్వకారణమన్నారు. ఈ పోటీల ద్వారా బయ్యారం గ్రామం పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతుందని తెలిపారు. వాజపేయి ప్రధానమంత్రి గా వున్న కాలంలో భారత్ఉపాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా "గెలుపుఉఓటములకన్నా మనసులు గెలుచుకొని రావాలి" అన్న సందేశాన్ని గుర్తు చేస్తూ, బయ్యారానికి వచ్చిన క్రీడాకారులు కూడా ఇక్కడి ప్రజల మనసులు గెలుచుకొని వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీలను బయ్యారం గ్రామంలో నిర్వహించేందుకు బాధ్యత తీసుకున్న కంది చారిటబుల్ ట్రస్ట్ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్రీడా పోటీల నిర్వహణ కోసం వారు సుమారు ఆరు నెలల పాటు శ్రమించి, ఏర్పాట్ల నుంచి ఆతిథ్యం వరకు సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు గెలుపుఉఓటములను సమానంగా స్వీకరించి, అనుభవాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. చిన్నపాటి తప్పిదాలతో ఓడిపోయినప్పుడు నిరాశ చెందకుండా, గెలుపు ఇచ్చే ఆనందాన్ని, ఓటమి ఇచ్చే పాఠాలను జీవితానికి తీసుకెళ్లాలని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన చిన్నారులందరికీ ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతమైన బయ్యారంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించటం ఎంతో సంతోషకరమన్నారు. గ్రామీణ స్థాయిలో యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ తరహా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా జాతీయస్థాయి పోటీలను కూడా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి నాగలక్ష్మ, క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి, టోర్నమెంట్ అబ్జర్వర్ నిర్మల్ జంగ్దే,సర్పంచ్ చందర్రావు, కంది చారిటబుల్ ట్రస్ట్ సుబ్బారెడ్డి, విశ్వ భరత్ రెడ్డి, తాసిల్దార్, ఎంపీడీవో, ఎంపీఓ, క్రీడా శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాపై "1300" ఆక్షపణలు

## అత్యధికంగా చిట్యాల, అత్యల్పంగా చండూరు మున్సిపాలిటీలో అభ్యంతరాలు

## బుధవారం ఒక్కరోజే 234 దరఖాస్తులు

## పరిశీలించి.. పరిష్కరిస్తామన్న జిల్లా కలెక్టర్

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎలక్షన్లు నిర్వహించనున్న ఏడు మున్సిపాలిటీలకు సంబంధించి ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై బుధవారం నాటికి 1300 అభ్యంతరాలు వచ్చాయి. ఈనెల 5న జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్యాలయాలలో మున్సిపల్ స్థాయిలో, 6వ తేదీన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా స్థాయిలో ఓటర్ల జాబితాపై సమావేశాన్ని నిర్వహించారు. పార్టీల నాయకుల అభిప్రాయాలను కూడా స్వీకరించారు. వీటన్నింటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులను చేపట్టనున్నారు. ఈనెల 10న తుది ఓటర్ల జాబితా ప్రకటించనున్నట్లు తెలిపినప్పటికీ ఆ తేదీని 12వ తేదీ వరకు పొడిగించారు. కాగా మున్సిపల్ వార్డుల వారీగా ఈనెల 1న ప్రచురించిన ముసాయిదా ఓటర్ జాబితా పై వచ్చిన అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ముసాయిదా ఓటర్ జాబితా పై అఖిలపక్ష సమావేశంలో స్పష్టం చేశారు.

### చకచకా పరిశీలన...

ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు భారీగా రావడం, ఒక వార్డ్ నుంచి మరొక వార్డ్ లోకి ఓటర్లు వెళ్లడం, ఇతర ప్రాంతాల ఓటర్లు ప్రత్యక్షం కావడంతో వాటిని మార్చేందుకు




మున్సిపాల్ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈనెల 2 నుంచి వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకొని తప్పిదాలు ఎలా జరిగాయనే విషయంపై పరిశీలించి మార్పులు, చేర్పులపై చర్యలు ప్రారంభించారు. ప్రధానంగా వార్డ్ వారీగా ఇంటి నంబర్లను పరిశీలించి ఆయా వార్డ్ పరిధిలో ఓటర్లు ఉండేలా చూస్తున్నారు. తుది ఓటర్ల జాబితాను ప్రకటించేందుకు పొడగించిన తేదీ ప్రకారం ఈ నెల 12 వరకు సమయం ఉండటంతో అప్పటిలోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని భావిస్తున్నారు.

### -మార్పులు, చేర్పులపై కసరత్తు...

క్షేత్ర స్థాయికి అధికారులు ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు అధికారులు నిర్ణయించినట్లు సమాచారం. కేటాయించిన ఇంటినంబర్ల ప్రకారం ఓటర్ల జాబితా ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. సాధ్యమైనంత వరకు ఓటర్లకు, ఆశావహులకు ఇబ్బందులు రాకుండా జాబితాను తయారు చేసే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది.


### మున్సిపాలిటీల వారిగా...

నల్లగొండ జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలకు సంబంధించి ఈనెల 7 వరకు మొత్తం 1300 అభ్యంతరాలు వచ్చాయి. అందులో నల్లగొండ మున్సిపాలిటీకి సంబంధించి 226 అభ్యంతరాలు, మిర్యాలగూడ 181, హాలియా 168, దేవరకొండ 92, నందికొండ 221, చండూరు 85, చిట్యాల 327 అభ్యంతరాలు వచ్చాయి. కాగా బుధవారం ఒక్కరోజే ఏడు మున్సిపాలిటీలకు సంబంధించి 234 అభ్యంతరాలు రావడం గమనార్హం. అందులో నల్లగొండకు సంబంధించి 10 అభ్యంతరాలు రాగా మిర్యాలగూడ 5, హాలియా 11, దేవరకొండ 16, నందికొండ 151, చండూరు 31, చిట్యాల 10 అభ్యంతరాలు వచ్చాయి. ఇందులో అత్యధికంగా చిట్యాల మున్సిపాలిటీకి సంబంధించి 327 అభ్యంతరాలు రాగా ఇందులో అత్యల్పంగా చండూరు మున్సిపాలిటీకి 85 అభ్యంతరాలు వచ్చాయి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# రెవెన్యూ డివిజన్‌గా మారినా...
# గ్యాస్ కష్టాలు తీరలే..!




## ఎస్సై భూమేష్ ను ఘనంగా సన్మానించిన మీడియా అకాడమీ ఫెడరేషన్ జర్నలిస్టులు

మందమర్రి/ చెన్నూరు జనవరి 07
అక్షర కలం ప్రతినిధి:-




మందమర్రి మండలం రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై భూమేష్ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మీడియా అకాడమీ ఫెడరేషన్ జర్నలిస్టులు ఉత్తర తెలంగాణ అధ్యక్షలు చొప్పదండి జనార్ధన్ ఆధ్వర్యంలో బుధవారం బింగి సుధాకర్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షలు, ఠాగూర్ జైపాల్ సింగ్ మీడియా అకాడమీ ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షలు, ఎస్సై భూమేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిట్టల ఈశ్వర్ పాల్గొన్నారు.

## అరుణోదయ నాగన్నను పరామర్శించిన సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ అన్న

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



అనారోగ్యంతో బాధపడుతున్న అరుణోదయ నాయకుడు నాగన్నను సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ అన్న ఖమ్మంలో పరామర్శించారు. నాగన్న ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అశోక్ అన్న, ధైర్యంగా ఉండాలని సూచిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షంచారు. ఈ సందర్భంగా అశోక్ అన్నతో పాటు ఖమ్మం జిల్లా కార్యదర్శి పోలూరి శ్రీనివాస్, అరుణోదయ రాష్ట్ర నాయకులు బుజ్జయ్య, నారాయణ తదితరులు కూడా నాగన్నను పరామర్శించారు. ఆయన ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తూ అవసరమైన వైద్య సహాయం అందించాలని కుటుంబ సభ్యులను కోరారు. అరుణోదయ ఉద్యమానికి నాగన్న అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్న నాయకులు, ఆయన త్వరగా కోలుకుని మళ్లీ ఉద్యమ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షంచారు. ఈ పరామర్శ కార్యక్రమం ద్వారా నాయకుల మధ్య ఉన్న ఐక్యత, ఉద్యమ సహచర్యం మరోసారి స్పష్టమైందని కార్యకర్తలు వ్యాఖ్యానించారు.

## మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలను పరిష్కరించాలి-రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని.

సూర్యాపేట అక్షరకలం




మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని అన్నారు. మున్సిపల్ ఓటర్ జాబితా తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, అధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, హైదరాబాద్ నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షంచారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అదనపు కలెక్టర్ . సీతారామారావు తో కలిసి కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ జిల్లాల వారీగా ఓటరు జాబితాలపై వచ్చిన అభ్యంతరాల వివరాలను సమీక్షంచి మాట్లాడుతూ, ఈ నెల 12 వ తేదీ న వార్డుల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ జాబితా ప్రచురించడంతో పాటు, 13వ తేదీన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను ప్రచురిస్తామని తెలిపారు. 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఎలక్టరోల్స్ ప్రచురిస్తామని వెల్లడించారు. అభ్యంతరాలు, ఫిర్యాదులను క్షత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. 2025 సంవత్సరానికి సంబంధించి 3వ సప్లిమెంటరీ ఓటరు జాబితా నవంబర్ 15వ తేదీన విడుదలైందని, దాని ప్రకారం పట్టణాలలో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా జనవరి 1వ తేదీన విడుదల చేశామని తెలిపారు. అవసరమున్న అన్నిచోట్లా వెబ్ కాస్టింగ్ కు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ, జిల్లాలో వార్డు పరిధిలో మ్యాపింగ్ చేసేటప్పుడు బౌండరీ పరిధిలో కొన్ని తప్పిదాలు జరిగాయని , వాటిని క్షత్రస్థాయిలో పరిశీలన చేసి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మున్సిపల్ కమీషనర్లు హనుమంత్ రెడ్డి, రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, మున్వర్ అలీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి వెన్నుముక్క రైతు

అక్షర కలం, మందమర్రి జనవరి 07:



దేశానికి వెన్నుముక్క రైతు అని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల లోని యూకేజీ విద్యార్థులకు వ్యవసాయం గురించి తెలియజేయడానికి, వరి నాట్లు వేయడం, పంట కోతలు వంటివి నేర్చుకోవడానికి పొలాల్లోకి తీసుకొని వ్యవసాయం పట్ల అవగహన కార్యక్రమం విద్యార్థులకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వృత్తులన్నిటిలోకి ప్రపంచ ఆకలి తీర్చే వ్యవసాయం అనేది చాలా గొప్పదని, అలాంటి వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్న రైతులందరికీ ఎప్పటికీ ఋణపడి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకువీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల డీన్ రవి, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల. సునీత, తిరుమల ప్రీ ప్రైమరి ఉపాధ్యాయులు ఐహెప్సిబా, సునీతా, మంగ దేవి, లావణ్య, విద్యార్థుల పాల్గొన్నారు.

## గ్యాస్ ఏజెన్సీ లేక ప్రజల అవస్థలు
## పక్క మండలాల నుంచి ఆటోల్లో సిలిండర్ల తరలింపు
## అదనపు ఛార్జీల మోత...!

అక్షరకలం, చండూరు



చండూరు పట్టణం మున్సిపాలిటీగా, రెవెన్యూ డివిజన్‌గా అప్‌గ్రేడ్ అయ్యి పరిపాలన పరంగా ముందడుగు వేసినప్పటికీ, కనీస అవసరాలైన వంట గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటులో మాత్రం వెనుకబడిపోవడం గమనార్హం. డివిజన్ కేంద్రంగా మారిన చండూరులో నేటికీ ఒక్క గ్యాస్ ఏజెన్సీ కూడా లేకపోవడంతో వేలాది మంది వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### పక్క మండలాలే దిక్కు..

స్థానికంగా గ్యాస్ ఏజెన్సీ లేకపోవడంతో వినియోగదారులు సిలిండర్ రీఫిల్లింగ్ కోసం పక్కన ఉన్న నాంపల్లి, మర్రిగూడ, నల్గొండ ఏజెన్సీలపై ఆధారపడాల్సి వస్తోంది. బుక్ చేసుకున్న గ్యాస్ ఎప్పుడు వస్తుందో తెలియక, వచ్చినప్పుడు వాటిని తెచ్చుకోవడానికి ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. చాలా సందర్భాల్లో ఆటోల ద్వారా, ప్రైవేట్ వాహనాల ద్వారా ప్రమాదకర రీతిలో సిలిండర్లను తరలించుకుంటున్నారు.

### తడిసి మోపెడవుతున్న ఖర్చు...

ఇప్పటికే గ్యాస్ ధరలు ఆకాశాన్ని తాకుతుంటే, స్థానికంగా ఏజెన్సీ లేకపోవడం ప్రజల జేబులకు చిల్లులు పెడుతోంది. ఏజెన్సీల నుండి ఆటోల్లో సిలిండర్లు తెప్పించుకుంటున్నందుకు గాను ఒక్కో సిలిండర్‌పై రవాణా ఖర్చుల పేరుతో అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇంటికి డెలివరీ చేసే సౌకర్యం లేకపోవడంతో ఆటో ఛార్జీలు భరించలేక సామాన్యులు సతమతమవుతున్నారు.

### అభివృద్ధి చెందుతున్నా..సౌకర్యాలు నిల్...

చండూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంగా మారిన తర్వాత పట్టణ విస్తరణ పెరిగింది, జనాభా పెరిగింది. వాణిజ్యపరంగా కూడా పట్టణం అభివృద్ధి చెందుతోంది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన పట్టణంలో ఒక్క గ్యాస్ ఏజెన్సీని కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారుల, పాలకుల నిర్లక్ష్యనికి అద్దం పడుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు.

### వెంటనే ఏజెన్సీని ఏర్పాటు చేయాలి....

ఇప్పటికైనా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి చండూరు మున్సిపాలిటీలో నూతన గ్యాస్ ఏజెన్సీని మంజూరు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ డివిజన్ స్థాయికి తగ్గట్లుగా సౌకర్యాలు కల్పించి, అదనపు ఖర్చుల భారం నుంచి తమను విముక్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### వంట గ్యాస్ సమస్య తీరటం లేదు..... దోటి కిరణ్ (చండూర్)



పట్టణం పెరుగుతోంది, జనం పెరుగుతున్నారు, వ్యాపారాలు పెరుగుతున్నాయి. కానీ.. మా కనీస అవసరమైన వంట గ్యాస్ సమస్య మాత్రం తీరడం లేదు. మా యువత తరపున, చండూరు ప్రజలందరి తరపున అధికారులను, పాలకులను ఒక్కటే డిమాండ్ చేస్తున్నాం. దయచేసి మా గోడు వినండి. ఇకనైనా స్పందించి చండూరులో వెంటనే కొత్త గ్యాస్ ఏజెన్సీని ఏర్పాటు చేసి ఈ అదనపు ఖర్చుల భారం నుండి విముక్తి కలిగించండి.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు: ఇన్స్పెక్టర్ శ్రీహరి

అక్షర కలం/ సత్తుపల్లి:




కోడి పందేలు నిర్వహించిన, ఇసుక అక్రమ రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు, పేకాట జరగకుండా తీసుకుంటున్న చర్యలలో భాగంగా గతంలో సత్తుపల్లిలో కోడి పందేలు, జూదం నిర్వహించిన వారిని, అదేవిదంగా ఇసుక క్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారికీ కౌన్సిలింగ్ నిర్వహించి తహసిల్దార్ ఎదుట 17 మందిని బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని చైనా మాంజాను విక్రయించే దుకాణాలు, గోదాంలు, మార్కెట్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. చైనా మాంజాను ఉపయోగించి గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక పక్షులు, పశువులు, ప్రజలు, ముఖ్యంగా బైక్లపై ప్రయాణించే వారు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. చైనా మాంజాను విక్రయించడం, కొనుగోలు చేయడం పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం నేరమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే జైలు శిక్షతో పాటు రూ.10 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ పువ్వాడ, మాజీ ఎమ్మెల్యే కందాళ తదితర ప్రముఖులతో కలిసి స్వర్గీయ అచ్చమ్మకు నివాళులు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల శాఖ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మం మాతృమూర్తి అచ్చమ్మ మంగళవారం సాయంత్రం మృతి చెందారు. ఖమ్మం పర్యటనకు విచ్చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెంలోని బ్రహ్మం నివాసాన్ని సందర్శించి స్వర్గీయ అచ్చమ్మ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. కేటీఆర్ తదితర ప్రముఖులు బ్రహ్మం,ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పోష్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 07:




ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హెరాస్ మెంట్ (పోష్)- 2013 చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా సంక్షమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, స్థానిక, అంతర్గత ఫిర్యాదుల కమిటీల ప్రతినిధులు కవిత, శివ కీర్తి లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళ ఉద్యోగులతో పోష్ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పోష్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం, నివారణ, పరిష్కారంపై తెలుసుకోవాలని, మహిళల సంక్షమం కొరకు ఈ చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. జిల్లాలో స్థానిక, అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు తాము పని చేసే ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఈ కమిటీలను సంప్రదించవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో స్థానిక ఫిర్యాదుల కమిటీ కొనసాగుతుందని, కనీసం 10 మంది పని చేసే జిల్లా శాఖ కార్యాలయాలలో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేసి జిల్లా సంక్షమ శాఖ కార్యాలయానికి వివరాలు తెలియజేసినట్లయితే ఆన్ లైన్ షీ బాక్స్ పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందని కొనసాగుతున్నాయని తెలిపారు.

## .మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 07:



మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రకటన, నామినేషన్ కేంద్రాలు, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఎన్నికల అధికారులకు విధుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఇతర ప్రతి అంశంపై పర్యవేక్షంచాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం పరిధిలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఫోటో ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల వివరాల ప్రకటన, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఓటరు జాబితాల ప్రకటనపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ జాబితాలో ఉండేలా పర్యవేక్షంచాలని, ఒకే కుటుంబానికి చెందిన అర్హత గల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చూడాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లలో 2వ సాధారణ ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించి అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల జాబితా, ఫోటో ఓటర్ జాబితాలను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రం, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంధుల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 07:

అంధుల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలకు జిల్లా సంక్షమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మాధ్యమిక విద్యాధికారి అంజయ్య, జిల్లా మైనారిటీ సంక్షమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ లతో కలిసి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంధుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని అన్నారు. తన చిన్నతనంలోనే చూపును కోల్పోయి 17 సంవత్సరాల వయసులోనే తాను చదివిన పాఠశాలలో ప్రొఫెసర్ గా నియమించబడ్డాడని తెలిపారు. అంధుల తేలికగా చదివి, రాయగలిగే లిపి తయారు చేయడం కోసం అహర్నిశలు కృషి చేశారని, చార్లెస్ బార్బియర్ తయారు చేసిన 12 చుక్కలను 6 చుక్కలకు తగ్గించి అవసరమైన రీతిలో పేర్చుతూ అక్షరాలు, పదాలు, అంకెలు, సంగీత చిహ్నాలను రూపొందించాడని తెలిపారు. విప్లవత్మకమైన మార్పుతో 6 చుక్కలతో 250 గుర్తులు రూపొందించారని, ప్రపంచవ్యాప్తంగా బ్రెయిలీ లిపి కి గుర్తింపు వచ్చిందని తెలిపారు. దేశంలో బ్రెయిలీ గౌరవార్థం 2 రూపాయల నాణాన్ని అతని బొమ్మతో విడుదల చేసిందని, ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు తమ దేశపు కరెన్సీపై లూయిస్ బ్రెయిలీ బొమ్మను ముద్రించి విడుదల కేసి గౌరవించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# 10 నుండి టెక్నికల్ సర్టిఫైట్ కోర్స్ పరీక్షలు-డిఈఓ బిక్షపతి

**అక్షరకలం నల్గొండ**

టెక్నికల్ సర్టిఫైట్ కోర్స్ పరీక్షలు ఈనెల 10 నుండి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్య శాఖ అధికారి బిక్షపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రాయింగ్ టైలరింగ్ లోయర్, హైయర్ పరీక్షల హాల్ ట్కిట్లను అధికారిక వెబ్సైట్ లో ఉంచారు. అభ్యర్థులు వారి జిల్లా పేరు, ట్రేడ్ కోడ్తో ట్రేడ్ పేరును, అభ్యర్థి పేరును, అభ్యర్థి పుట్టిన తేదీ నమోదు చేయడం ద్వారా హాల్ ట్కిట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చును డైరెక్టర్ ప్రభుత్వ పరీక్షలు, హైదరాబాద్, తెలంగాణ వారు ఈ పరీక్షల కు హాజరగు టైలోరింగ్ లోయర్, హైయర్ అబ్యర్థులు కుట్టు మెషిన్ తప్పనిసరిగా తెచ్చుకోవలని పేర్కొన్నారు. కావున అభ్యర్థులు వెంటనే హాల్ టిట్స్ డౌన్లోడ్ చేసుకొని పరీక్ష కేంద్రము వివరములు తెలుసుకొని సకాలంలో పరీక్ష కేంద్రం వద్దకు హాజరు కావలసిందిగా కోరారు.

**8 పరీక్ష కేంద్రాల ఏర్పాటు....**

ఈ పరీక్షల కోసం నల్లగొండ పట్టణంలో 8 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ రోడ్డులోని గవర్నమెంటు హై స్కూల్, బాలికల హై స్కూల్ నల్గొండ, ఎస్పీ ఆర్ హై స్కూల్, ఎస్ఎస్ స్కూల్ ఆఫ్ లర్నింగ్, నారాయణ హైస్కూల్, ఎంవిఆర్ హై స్కూల్, డాన్ బోస్కో హై స్కూల్, గవర్నమెంట్ హై స్కూల్ దేవరకొండ రోడ్ నల్లగొండ నందు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకై రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్

**యాదాద్రి భువనగిరి అక్షరకలం**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు.



బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, నామినేషన్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఎన్నికల అధికారుల విధుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఇతర ప్రతి అంశంపై పర్యవేక్షంచాలని అన్నారు.పోలింగ్ కేంద్రం పరిధిలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఫోటో ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల వివరాల ప్రకటన, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఓటరు జాబితాల ప్రకటనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరూ జాబితాలో ఉండేలా పర్యవేక్షంచాలని, ఒకే కుటుంబానికి చెందిన అర్హత గల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చూడాలని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సంసిద్ధత, వార్డు వారీ ఓటరు జాబితాల ఖచ్చితత్వం, పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లు, ఎన్నికల సిబ్బంది నియామకం, లాజిస్టిక్స్, భద్రతా చర్యలు, ఎన్నికల నియమావళిని తప్ప కుండా అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# సర్పంచ్ అనంతరెడ్డిని సన్మానించిన రాష్ట్ర బీసీ సంఘం యువజన ప్రధాన కార్యదర్శి సిరిగిరి కృష్ణమూర్తి



**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామ సర్పంచ్ అనంతరెడ్డిని రాష్ట్ర బీసీ సంఘం యువజన ప్రధాన కార్యదర్శి సిరిగిరి కృష్ణమూర్తి ఘనంగా సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన అనంతరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కృష్ణమూర్తి ఎన్నికల్లో విజయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్న అనంతరెడ్డి నిత్యం ప్రజల్లో ఉంటూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి అనంతరెడ్డి అని ఆయన నాయకత్వంలో గ్రామం మరింత పురోగతి సాధించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు యువకులు పాల్గొన్నారు.

# ఎవరెస్ట్ శిఖరాధిరోహణకు ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రిని కలిసిన మౌంటేనియర్ మోహిత్ కుమార్.

**అక్షర కలం/ సత్తుపల్లి**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సత్తుప్పాలి నియోజకవర్గానికి చెందిన అథ్లెట్ మౌంటెనియర్ బర్మావత్ మోహిత్ కుమార్ ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం మౌంట్ ఎవరెస్ట్ను అధిరోహించేందుకు అవసరమైన ప్రభుత్వ సహాయాన్ని కోరుతూ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోతికుమార్ తన జీవిత నేపథ్యన్ని, కఠిన పరిస్థితుల్లో సాగుతున్న తన ప్రయాణాన్ని ముఖ్యమంత్రి కి వివరించారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన మోతికుమార్ తల్లిదండ్రులు పండ్ల విక్రయంతో జీవనం కొనసాగిస్తున్నారని, స్వంత నివాస గృహం కూడా లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ, అనేక అడ్డంకులను అధిగమిస్తూ పర్వతారోహణ రంగంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయన ఆఫ్రికా ఖండంలో అత్యున్నత శిఖరం మౌంట్ కిలిమంజారో (5,895 మీటర్లు), యూరప్ ఖండంలో అత్యున్నత శిఖరం మౌంట్ ఎల్బ్రస్ (5,642 మీటర్లు)ను విజయవంతంగా అధిరోహించినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం మౌంట్ ఎవరెస్ట్ (8,849 మీటర్లు)ను అధిరోహించడమే తన జీవిత లక్ష్యమని తెలిపారు. ఈ ఘనత ద్వారా తెలంగాణ రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో పాటు రాష్ట్రంలోని నిరుపేద యువతకు స్ఫూర్తిగా నిలవాలనే ఆశయంతో ఈ సాహస యాత్రను చేపడుతున్నట్లు మోహిత్ కుమార్ వెల్లడించారు. మోతికుమార్ విజ్ఞప్తికి స్పందించిన ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన సహకారం అందించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు చేయనున్నట్లు చెప్పారని ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి కూడా పాల్గొని, మోహిత్ కుమార్ ఎవరెస్ట్ యాత్రకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మోహిత్ కుమార్ ముఖ్యమంత్రి కి మరియు సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.




# మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని.**

**(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి, జనవరి, 07)**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రకటన, నామినేషన్ కేంద్రాలు, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఎన్నికల అధికారులకు విధుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఇతర ప్రతి అంశంపై పర్యవేక్షంచాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం పరిధిలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఫోటో ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల వివరాల ప్రకటన, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఓటరు జాబితాల ప్రకటనపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ జాబితాలో ఉండేలా పర్యవేక్షంచాలని, ఒకే కుటుంబానికి చెందిన అర్హత గల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చూడాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లలో 2వ సాధారణ ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని ఆమె తెలిపారు.జిల్లా రెవెన్యూ కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ జిల్లాలోని 4 ( నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూరు) మున్సిపాలిటీల లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించి అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల జాబితా, ఫోటో ఓటర్ జాబితాలను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రం, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, ఆయా మున్సిపల్ కమిషనర్లు గోల్కొండ నర్సయ్య, శ్రీ రాములు, నాగరాజు, శ్రీకాంత్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహణ ... జిల్లా సంక్షమ అధికారిణి వేల్పుల విజేత

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



నేడు (జనవరి 8న) అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షమ అధికారిణి వేల్పుల విజేత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా స్థాయి ఆటల పోటీల యందు పాల్గొని మొదటి, రెండవ స్థానంలో నిలిచిన దివ్యాంగులకు బహుమతులు, సర్టిఫికెట్లను ఈ వేడుకలలో అందజేయనున్నట్లు, ఈ వేడుకలలో భారీ సంఖ్యలో దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా జిల్లా సంక్షమ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విడాకులు ఒక హక్కు.. తప్పు కాదు

**సఖ్యత – వన్ స్టెప్ సెంటర్, అడ్వకేట్ అండ్ లీగల్ మీడియేటర్ రాజలింగు మోతె**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 07:**



వివాహం జీవితంలో అత్యంత ముఖ్యమైన బంధం. ప్రేమ, విశ్వాసం, పరస్పర గౌరవం మీద నిలబడిన సంబంధం అది. కానీ ప్రతి వివాహం అలా నిలబడుతుందని చెప్పలేం. కొన్నిసార్లు వివాహ జీవితం ప్రేమకు బదులుగా బాధకు, భద్రతకు బదులుగా భయానికి, ఆనందానికి బదులుగా ఆత్మవేదనకు కారణమవుతుంది. అటువంటి పరిస్థితుల్లో "భరించడమే గొప్ప" అనే ఆలోచన కంటే, "విడాకులు మేలు" అనే వాస్తవాన్ని సమాజం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.



**త్యాగం చేయాల్సిన అవసరం లేదు**

సమాజంలో ఇప్పటికీ విడాకులను ఒక అపజయంగా చూస్తారు. ముఖ్యంగా మహిళల విషయంలో ఎంతైనా భరించాలి, పిల్లల కోసం త్యాగం చేయాలి,సమాజం ఏమంటుంది? అనే ప్రశ్నలతో వారి జీవితాన్ని బంధిస్తారు. కానీ మానసిక వేధింపులు, నిరంతర అవమానాలు, అనుమానం, హింస, నిర్లక్ష్యం వంటి పరిస్థితుల్లో జీవించడం నిజంగా జీవితం కాదనే నిజాన్ని మనం ఒప్పుకోవాలి.

**బాధగా మారితే బంధం కాదు**

వివాహం ఇద్దరి సంతోషానికి మార్గం కావాలి, కానీ ఒకరికి మాత్రమే బాధగా మారితే అది బంధం కాదు, బరువుగా మారుతుంది. శారీరక హింస మాత్రమే కాదు, మాటలతో చేసే గాయాలు, నిర్లక్ష్యం, నియంత్రణ, స్వేచ్ఛ లేకుండా చేయడం కూడా తీవ్రమైన మానసిక హింసే. అలాంటి పరిస్థితుల్లో రోజూ భరించడం కంటే, ఒకసారి ధైర్యంగా నిర్ణయం తీసుకోవడం మేలైన మార్గం కావచ్చు.

**విడాకులు ఒక కొత్త ప్రారంభం కావచ్చు**

విడాకులు అంటే జీవితం ముగిసినట్టుకాదు. అది ఒక కొత్త ప్రారంభం కావచ్చు. గౌరవంతో, ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా జీవించే అవకాశం విడాకుల తర్వాత చాలామందికి లభిస్తుంది. పిల్లల విషయంలో కూడా "ఒకే ఇంట్లో నిరంతర గొడవలు" కంటే "రెండు ప్రశాంతమైన ఇళ్లు" మేలేనని నిపుణులు చెబుతున్నారు.

**భరించలేనప్పుడు విడాకులే మేలు**

అయితే, విడాకులు తొందరపాటు నిర్ణయం కావద్దు. సమస్యలను పరిష్కరించడానికి సంభాషణ, కౌన్సిలింగ్, కుటుంబ పెద్దల సహాయం వంటి మార్గాలు ముందుగా ప్రయత్నించాలి. కానీ అవన్నీ విఫలమై, జీవితం అసహనంగా మారినప్పుడు విడాకులే మేలు.

**జీవితం భరించడానికి కాదు**

సమాజం కూడా తన దృక్పథన్ని మార్చుకోవాలి. బాధలో ఉన్న వ్యక్తిని "సర్దుకో" అని చెప్పడం కాదు, "నీ సంతోషం ముఖ్యం" అని భరోసా ఇవ్వాలి. ఎందుకంటే జీవితం ఒక్కటే, అది భరించడానికి కాదు ఉ బతకడానికి, ఆనందంగా జీవించడానికి.

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితర ప్రముఖులతో కలిసి ఖమ్మం బీఆర్ఎస్ సభకు హాజరు



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

కాంగ్రెస్ సర్కార్ ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని, అసెంబ్లీ ఎన్నికలు ఇప్పుడు జరిగినా బీఆర్ఎస్ 100 సీట్లలో ఘన విజయం సాధించడం తథ్యమని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.బీసీలకు 42% రిజర్వేషన్స్ కల్పనతో పాటు 56 హామీలిచ్చి,ప్రజలకు అలవికాని 432 వాగ్దానాలు చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.ఖమ్మం తెలంగాణ భవన్ లో బుధవారం జరిగిన సభలో ఉమ్మడి జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో గెలిచిన సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డ్ సభ్యుల సన్మానసభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు ప్రజల సంక్షమం, అభివృద్ధిని విస్మరించి కేవలం శంకుస్థాపనలకే పరిమితమయ్యారని విమర్శించారు.రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో తెలంగాణ అన్ని విధాలా అభివృద్ధి చెందిందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.సీతారామ,భక్త రామదాసు నీటి పారుదల ప్రాజెక్టులతో ఖమ్మం జిల్లా ఆకుపచ్చగా, సస్యశ్యామలంగా మారిందని వివరించారు.మున్నేరు ద్వారా ఈ ప్రభుత్వం గార్ల, బయ్యారం మండలాలకు నీళ్లించే కార్యాచరణ చేపట్టనట్టయితే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ప్రజల ఆకాంక్షను నెరవేర్చుతామని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.బీసీ బిడ్డనైన తనను ఊహించని విధంగా కేసీఆర్ పెద్దల సభ రాజ్యసభకు పంపారని,రెండవ సారి కూడా అవకాశమిచ్చారని వద్దిరాజు చెప్పారు.జిల్లా అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోని ముగ్గురు చిల్లరమల్లర రాజకీయాలకు ఒడగట్టి కార్పోరేటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.కార్పోరేటర్లకు బీఆర్ఎస్ పునర్జన్మ ఇస్తే ఈ విధంగా పార్టీని వీడి వెళ్లడం క్షమించరానిదన్నారు. జిల్లాలోని పంచాయతీల్లో 40 శాతానికి పైగా బీఆర్ఎస్ గెల్చుకుని సత్తా చాటిందని,ఇక ముందు జరిగే అన్ని ఘన విజయం సాధిస్తామని,కాంగ్రెస్ భూస్థాపితం కాక తప్పదని ఎంపీ రవిచంద్ర ధీమాగా చెప్పారు.ఖమ్మం జిల్లాలో ప్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుకు ప్రజలు ఘన స్వాగతం పలికారని, మీటింగ్ ప్రభంజనం మాదిరిగా స్వచ్ఛందంగా తరలి వచ్చారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.బీఆర్ఎస్ పట్ల ప్రజలలో రోజురోజుకూ ఆదరణ పెరుగుతున్నదని చెప్పడానికి కేటీఆర్ జిల్లా పర్యటనయే ప్రబల నిదర్శనమని,అసెంబ్లీకి ఇప్పుడు ఎన్నికలు వచ్చినా కూడా కేసీఆర్ నా యకత్వాన 100 సీట్లలో ఘన విజయం సాధించడం తథ్యమని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

# మేడారంలో జరుగుతున్న అభివృద్ధి, సౌకర్యాల పనుల్లో వేగం పెంచాలి.

**మేడారం లో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన.**

**మేడారంలో సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకున్నమంత్రి సీతక్క.**

**తాడ్వాయి: అక్షరకలం**



జాతర సమీపిస్తుండటంతో మేడారంలో జరుగుతున్న అభివృద్ధి, సౌకర్యాల పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.బుధవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ అభివృద్ధి పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కాన్, ఐ టి డి ఏ పీవో చిత్ర మిశ్రాలతో కలిసి మేడారం మ్యూజియం, చిలకలగుట్ట, ఊరట్టం కాజ్ వే, జంపన్న వాగు పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ శు క్రవారం లోపు ఆర్చ్ పిల్లర్లు, సంబంధిత నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి పర్యటన సందర్భంగా మేడారంలో సభ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించి ఏర్పాటు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముందస్తు ముక్కులు చెల్లించుకోవడానికి వస్తున్న భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా దర్శనాలు కల్పించాలని, ప్రతి పనిని గడువులోగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు.మేడారం జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి కావాలని, ప్రతి శాఖ బాధ్యతగా పనిచేయాలనిమంత్రి స్పష్టం చేశారు. భక్తుల భద్రత, సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా అధికారులు ముందుకు సాగాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హై లెవెల్ వంతెన నిర్మాణానికి శంఖుస్థాపన

**యాదాద్రి భువనగిరి అక్షరకలం**

భువనగిరి మండలం లోని అనాజీపురం – జంపల్లి గ్రామాల మధ్యన గల "హై లెవల్ వంతెన నిర్మాణ శంఖుస్థాపన" పనులు గురువారం జరుగుతాయి. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొంటారు.మధ్యాహ్నం నుండి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి లోని క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక

# పేట లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

### పాల్గొన్న టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి,ఎమ్మెల్యే చింత ప్రభాకర్





**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

బుధవారం సదాశివపేట లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు టీజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, శ్రీకారం చుట్టారు. కార్యక్రమం లో మొదట పాత మున్సిపల్ వద్ద భూమి పూజ, తదుపరి తాసిల్దార్ ఆఫీస్ వద్ద డివైడర్ పూజా కార్యక్రమం తర్వాత సిద్ధాపూర్ రోడ్ లో సెంట్రల్ బటర్ఫ్లైలైటింగ్ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ, పట్టణ మాజీ కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట

## రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 07:**





చెన్నూరు నియోజకవర్గ ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు పెద్ద పీట వేస్తూ నియోజకవర్గ పరిధిలో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ లోని ఆర్కె 1 ప్రాంతంలో 15 లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘ నిధులతో క్రిస్టియన్ స్మశాన వాటిక లో అంతర్గత రహదారి నిర్మాణం, వేచి ఉండు గది, డ్రెస్సింగ్ రూమ్, ఫెన్సింగ్ ఇతర పనులకు క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పటిష్టమైన లైటింగ్ వ్యవస్థ కొరకు 40 లక్షల రూపాయల వ్యయంతో నూతన టవర్ వగన్ వెహికల్ ప్రారంభించారు. అదేవిధంగా క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో గల ఆర్ఆర్ నగర్ లో 50 లక్షల రూపాయల 15వ పట్టణ ప్రగతి ఆర్థిక సంఘం నిధులతో హిందూ స్మశాన వాటిక, అంతర్గత రహదారి నిర్మాణం, వెయిటింగ్ హాల్, డ్రెస్సింగ్ రూమ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ, సింగరేణి సిఎండి చే నిధులు మంజూరు చేసుకుని, 15 లక్షల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి ఉన్నట్లయితే నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లైటింగ్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ప్రతిరోజు పర్యవేక్షించాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో సౌర విద్యుత్ లైట్లను గ్రామాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, ఈ క్రమంలో ఇప్పటివరకు 30 లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, రామకృష్ణాపూర్ ప్రాంతం కొరకు 3 మంజూరు అయ్యాయన్నారు. మున్సిపల్ పరిధిలో లే అవుట్లను సక్రమంగా చేపట్టి రహదారులు, మురుగు కాలువలు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నివాసానికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ పథకం క్రింద 40 కోట్ల రూపాయలతో త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు పనులు చేపట్టడం జరిగిందని, 4 నెలలలో పనులు పూర్తిచేసి త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి మనిషి మరణించిన తర్వాత గౌరవంగా పంపించేందుకు స్మశాన వాటిక అవసరమని, ఈ క్రమంలో ప్రజల సౌకర్యార్థం 50 లక్షల రూపాయల వ్యయంతో హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేయడం జరుగుతుందని, అవసరం మేరకు 20, 30 లక్షల రూపాయలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. స్మశాన వాటికలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లైటింగ్, అంతర్గత రహదారులు, ఇతర అవసరాలను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేసిన హిందూ స్మశాన వాటిక పనులను 2 నెలలలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం లైటింగ్ ఏర్పాటు కొరకు మంజూరు చేసిన వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అన్ని వార్డులు, పబ్లిక్ ప్రాంతాలలో సోలార్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటీలలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని, ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాసభల కరపత్రాల ఆవిష్కరణ



**అక్షర కలం/భద్రాచలం**

భద్రాచలం పట్టణ కేంద్రంలో, ఎస్సీ బాయ్స్ హాస్టల్ ఎదుట ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్ యూ), భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఇరవైమూడోవ తెలంగాణ రాష్ట్ర మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా కమిటీ సభ్యులు దండవుల రామ్ చరణ్, కనుకు జార్జి లు మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు నిర్వహించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, మెస్ కాస్మోటిక్ చార్జీలు సకాలంలో ఇవ్వాలని, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన పథకం బిల్లులు విడుదల చేయాలని అనేక పోరాటాలు చేసారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో,కళాశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, కేజీబీవీ లలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పోరాడిందన్నారు. ఖమ్మంలో జరగనున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఎరవైమూడో వ రాష్ట్ర మహాసభలలో గత పోరాటాలను సమీక్షంచుకొని, భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. మహాసభలకు భారీగా విద్యార్థులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. తదితరులు పాల్గొన్నారు

# ద్వంద బాధ్యతలతో పాఠశాలలకే పరిమితమవుతున్న ఎం ఈ ఓ లు.

**అక్షర కలం / ఇల్లందు.**

ద్వంద బాధ్యతలతో ఎం ఈ ఓ లు పాఠశాలలకే పరిమితమవుతున్నారని, పెండింగ్ లో ఉన్న మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జనవరి 8న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాలను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ప్రతినిధి బృందం ఇల్లందు మండల ఎంఈఓ కార్యాలయంలో ఉన్న సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ మాట్లాడుతూ జనవరి 8న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, డీఈఓ లను కలవడానికి వెళుతున్నామని ఆరోజు వంట చేయమని తెలిపారు.



ప్రభుత్వాలు మారిన మధ్యాహ్న భోజన పథక కార్మికుల తలరాతలు మారకపోగా మరిన్ని సమస్యలు తోడువు తున్నాయని, ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులను స్కూల్లో పిల్లల సంఖ్య తక్కువ ఉందని, ఇప్పటిదాకా 25 సంవత్సరాలుగా వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వం తొలగించాలని నిర్ణయించి తొలగిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పెండింగ్లో ఉన్న బిల్లులు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోడిగుడ్డు ప్రభుత్వమే సరఫరా చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ జిల్లా కార్యదర్శి సుల్తానా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ ఇల్లందు సిఐటియు మండల కార్యదర్శి కుమారి, ఐలమ్మ,మీర, చంద్రకళ,పద్మ,విజయ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాలను సద్వినియోగం చేసుకోండి.. డేవిడ్ రాజ్

**అక్షర కలం/భద్రాచలం**

నిరుద్యోగులైన గిరిజన యువతీ యువకులుఅందివచ్చినఅవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. బుధవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని వైటీసీలో గిరిజన యువతి యువకులకు గెస్ట్ సర్వీస్ అసోసియేట్, ఎలక్ట్రానిక్ హార్డ్వేర్, డ్రోన్ సర్వీస్ ఎలక్ట్రీషియన్ శిక్షణ అందిస్తున్నకేంద్రాన్నిఆయనసందర్శించారు. శిక్షణ తీసుకుంటున్నయువతీ యువకులకు అందుతున్నసౌకర్యాల గురించిఅడిగితెలుసుకున్నఅనంతరంఆయ



ˆనయువకులకుపలుసూచనలు ఇస్తూ పై చదువులు చదువుకొని ఉద్యోగాల కోసంఎదురుచూడకుండా ఐటీడీఏ ద్వారా వివిధ కోర్సులలో వృత్తి నైపుణ్యాలకు సంబంధించిన శిక్షణలు యువతి, యువకులుశ్రద్ధగా నేర్చుకొని వివిధ ప్రైవేట్ రంగాలలో ఉద్యోగఅవకాశాలుపొందికుటుంబాలను పోషించుకోవాలని అన్నారు.అరవై రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో యువతీ యువకులు శిక్షణ ఏజెన్సీల కోఆర్డినేటర్లు ఇస్తున్న సూచనలను అవగాహన చేసుకొని నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అన్నారు. డ్రోన్ సర్వీస్ ఎలక్ట్రీషియన్ శిక్షణ చేసిన యువతి యువకులకు నూతనంగా వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులు రావడంతో డ్రోన్ ద్వారానేవ్యవసాయానికిసంబంధించి అన్నిపనులుచేసుకోవ చ్చునిఅన్నారు. గెస్ట్ సర్వీస్ అసోసియేట్ మరియు ఎలక్ట్రానిక్ హార్డ్వేర్ శిక్షణ పూర్తి చేసుకున్న యువతీ యువకులకు హైదరాబాదులోవివిధ[illegible] ప్రైవేటురంగములల[illegible]పనిచేయడానికిఅవకాశాలు కల్పించడంజరుగుతుందనిఅన్నారు. ఈ శిక్షణ తీసుకుంటున్న యువతీ యువకులకు శిక్షణ పూర్తయ్యే వరకు ఉచిత వసతి భోజన సౌకర్యాలు కల్పిస్తున్నందున చాలా శ్రద్ధగా శిక్షణ తీసుకొనిఉపాధిఅవ కాశాలుపొందాలని అన్నారు. అనంతరం శిక్షణ తీసుకుంటున్న యువతీయువకు లకుశిక్షణకుసంబంధించిన మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో జేడీఎం ఎˆహరికృష్ణ, వివిధ కోర్సుల శిక్షకులు శ్రీనివాస్, అరుణ, సులోచన, అబ్దుల్, భవాని, అనూహ్య, వినీత, సమ్మయ్య యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధ వనం సందర్శించిన జెన్కో డైరెక్టర్

**అక్షర కలం నాగార్జునసాగర్ :-**

నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని బుధవారం నాడు తెలంగాణ జెన్కో హెచ్ ఆర్ డైరెక్టర్ ఎస్ యు కుమార్ రాజు జెన్కో ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ వనం లోని పలు విభాగాలను సందర్శించారు. వీరికి బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రులు బుద్ధవనం బ్రోచర్లతో, బుద్ధవనం కండువాలతో సత్కరించారు. అనంతరం వీరు మహాస్తుపం సమావేశ మందిరంలో బుద్ధ వనం విశేషాలు తెలియజేసే లఘు చిత్రాన్ని వీక్షంచారు.వీరితోపాటు జన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్, జెన్కో అధికారులు రఘురాం, వెంకట సత్య శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు కృషి

## రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 07:**

విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారుల ప్రతిభ వెలికి తీసేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో కాకా వెంకటస్వామి మెమోరియల్ చేపట్టిన టి 20 లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కు ఆయన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి హాజరై, పోటీలను ప్రారంభించారు. ముందుగా కాకా వెంకటస్వామి చిత్రపటానికి నివాళులు అర్పించి, అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి స్వయంగా క్రికెట్ ఆడి, క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ, గత 2 సంవత్సరాల క్రితం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని, ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో దాదాపు



500 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. 17న హైదరాబాద్ లోని జింనా మైదానంలో తుది పోటీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తితో పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఏకాగ్రత పెంపొందుతుందని తెలిపారు. జిల్లా స్పోర్ట్స్ అథరిటీ ఆధ్వర్యంలో స్టేడియం ఏర్పాటుకు చర్యలు మతీసుకుంటున్నామని, జిల్లాలో స్టేడియం కప్ నిర్వహణకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రస్తుత సమయంలో ప్రజలలో శారీరక శ్రమ తగ్గిందని, తద్వారా అనారోగ్యాలకు గురవుతున్నారని, అంటు వ్యాధులను తట్టుకునే శక్తిని కోల్పోతున్నారని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులైన మధుమేహం, రక్తపోటులకు గురై చిన్న పనులకు అలసిపోతున్నారన్నారు. ఆటలు, క్రీడలతో ప్రతి ఒక్కరు శారీరక దారుఢ్యం, మానస ఉల్లాసం పొందుతారని, ఆత్మస్థైర్యం పెంపొందుతుందని తెలిపారు. నాయకత్వ లక్షణాలు, స్నేహభావం అలవాడతాయని, పనిలో ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దానవాయిగూడెంలో చేయుతనందించిన కాంగ్రెస్ నేత "చల్లా కృష్ణ"



అక్షర కలం/ దానవాయిగూడెం:

పాలేరు నియోజకవర్గ పరిధిలోని 59వ, డివిజన్ దానవాయిగూడెం కి చెందిన "బైముతక భద్రమ్మ" ఇటీవల కాలంలో అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు తుంభూరు దయాకర్ రెడ్డి సలహామేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు "చల్లా కృష్ణ " మృతుల కుటుంబాన్ని పరామర్శించి , ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి మనోధైర్యం ని నింపారు, బుధవారం రోజు"దశదిన కార్యక్రమానికి " తమ వంతు సహాయంగాలి "చల్లా కృష్ణ" 5,000/ రూపాయలు కుటుంబసభ్యులకు అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లపుడూ కాంగ్రెస్ పార్టీ తరుపున అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చల్లా కృష్ణ టీమ్ సభ్యులు పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు .

## మధ్యవర్తిత్వానికి నా సంపూర్ణ మద్దతు

### న్యాయవ్యవస్థలో మధ్యవర్తిత్వానికి ప్రాధాన్యం పెరగాలి

### : జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 07 అక్షర కలం



న్యాయవ్యవస్థలో రోజురోజుకీ కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కోర్టులపై భారం తగ్గించేందుకు మధ్యవర్తిత్వం (మెడియేషన్) అత్యంత ప్రభావవంతమైన ప్రత్యామ్నాయ పరిష్కార మార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు భవనంలో 'న్యాయవ్యవస్థలో మధ్యవర్తిత్వం ఉ మిడియేటర్ పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు, సీనియర్ఉజూనియర్ న్యాయాధికారులు, న్యాయవాదులు, కక్షదారులు



పాల్గొన్నారు. మధ్యవర్తిత్వం అనేది వివాదంలో ఉన్న పక్షల మధ్య తటస్థ వ్యక్తి సహకారంతో స్నేహపూర్వకంగా పరిష్కారం కనుగొనే విధానమని ఆమె వివరించారు. ఇందులో కోర్టు తీర్పు విధించకుండా, పక్షల అంగీకారంతో పరిష్కారం సాధించడంతో ఇరుపక్షల మధ్య సంబంధాలు చెడిపోకుండా సమస్యకు ముగింపు లభిస్తుందన్నారు. భారత న్యాయవ్యవస్థలో మధ్యవర్తిత్వానికి ప్రత్యేక స్థానం ఉందని, సివిల్ కేసులు, కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, వాణిజ్య వివాదాల్లో ఇది విజయవంతంగా అమలవుతోందని తెలిపారు. కోర్టులు కూడా అనేక సందర్భాల్లో కేసులను మధ్యవర్తిత్వానికి పంపిస్తూ త్వరిత న్యాయం అందించేందుకు ప్రోత్సహిస్తున్నాయన్నారు. మధ్యవర్తిత్వ ప్రధాన ప్రయోజనం సమయం, ఖర్చు ఆదా కావడమే కాక గోప్యతను కాపాడటం అని పేర్కొన్నారు. ముఖ్యంగా కుటుంబ వివాదాల పరిష్కారంలో ఈ విధానం ఎంతో ఉపయోగకరమన్నారు. అయితే ఇది విజయవంతం కావాలంటే పక్షల్లో సహకారం, పరస్పర గౌరవం అవసరమని, ప్రజల్లో మధ్యవర్తిత్వంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవాదులు, న్యాయమూర్తులు, ప్రభుత్వం కలిసి మధ్యవర్తిత్వ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మధ్యవర్తిత్వం కోర్టుల భారం తగ్గించడమే కాకుండా ప్రజలకు త్వరిత, స్నేహపూర్వక న్యాయం అందించే బలమైన మార్గమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీతతో పాటు అదనపు జిల్లా న్యాయమూర్తి కే. స్వప్న రాణి, సీనియర్ సివిల్ జడ్జి వి. భవాని, జూనియర్ సివిల్ జడ్జి ఎన్. మంజుల, న్యాయవాదులు, కక్షదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ను తప్పులు లేకుండా తయారు చేయాలి

### అదనపు కలెక్టర్ భాస్కరరావు

యాదాద్రి భువనగిరి అక్షరకలం

మున్సిపల్ వార్డు ఓటర్ల జాబితాల్లో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. బుధవారం భువనగిరి మున్సిపాలిటీ సందర్శించి మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కార్యాలయంకు విచ్చేసి, డ్రాఫ్ట్ ఓటర్ లిస్టు ను పరిశీలించారు, డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఏమైనా మార్పులు చేర్పుల కొరకు ఫిర్యాదులు అందితే వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ప్రజలకు ఎవ్వరికైననూ ఎటువంటి అభ్యంతరాలు, ఫిర్యాదులు ఉన్న యెడల అట్టి అర్జీలను స్వీకరించి, అభ్యంతరములను పరిష్కరించలన్నారు. ఈ కార్యక్రమం లో భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామలింగం సిబ్బంది పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్



### వార్డువారీ ఓటర్ల తుది జాబితా ప్రచురణకు సూచనలు ఉ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..



మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ముందస్తు సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీకుమిది బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, తెలంగాణ మున్సిపాలిటీ చట్టంఉ2019లోని సవరించిన సెక్షన్ 195ఉఎ ప్రకారం వార్డువారీ ఓటర్ల తుది జాబితాను ఈ నెల 12 న తప్పనిసరిగా ప్రచురించాలని సూచించారు. ఈ నెల 13వ తేదీన పోలింగ్ స్టేషన్ల వివరాల ముసాయిదా జాబితాను ప్రచురించి, వాటిని 'టిఉపోల్లలో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఈ నెల 16న పోలింగ్ స్టేషన్ల వివరాలతో పాటు ఫోటోతో కూడిన ఓటర్ల తుది జాబితాను ఆయా వార్డులలోని పోలింగ్ స్టేషన్ల వద్ద స్పష్టంగా ప్రచురించాలని తెలిపారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా అవసరమైన రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, జోనల్ అధికారులు, ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాల నియామకాన్ని వెంటనే పూర్తి చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అన్ని ఏర్పాట్లను ముందస్తుగా చేపట్టాలని కమిషనర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పలు అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకురాగా, ఆయా విషయాలపై కమిషనర్ తగిన సూచనలు, మార్గదర్శకాలను అందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి అదనపు కలెక్టర్ పాండు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగపు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సంఘాల రుణాల రీకవరి పై ప్రత్యేక దృష్టి సారించాలి

### ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మహిళా సంఘాల రుణాలు డిపాల్ట్ కాకుండా చర్యలు

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎన్.పి.ఏ కాకుండా జాగ్రత్తలు పాటించాలి

అలాట్ మెంట్ కు మించి రైస్ మిల్లులకు ధాన్యం తరలించ వద్దు

సెర్ప్ కార్యకలాపాల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 07 అక్షర కలం

మహిళా సంఘాల రుణాల రీకవరి పై ప్రత్యేక దృష్టి సారించి , ఫిబ్రవరి 15 నాటికి పెండింగ్ రుణాల రీకవరి పూర్తి చేయాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సెర్ప్ కార్యకలాపాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ లక్ష్యంలో 90 శాతం పూర్తి



చేశామని తెలిపారు. ధర్మారం, ఎలిగేడు ,ముత్తారం , శ్రీరాంపూర్ లో రుణాల పంపిణీ తక్కువగా ఉందని, ఆ మండలాల్లో రుణాల పంపిణీ పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. జిల్లాలోని చాలా మండలాల్లో ఆర్థికంగా రుణ లక్ష్యలను పూర్తి చేసినప్పటికీ, స్వశక్తి మహిళా సంఘాల సంఖ్యలో చేరుకోలేదని, నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం స్వశక్తి మహిళా సంఘాల సంఖ్య తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల్లో అవసరమైన చోట నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేసి రుణ లక్ష్యలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాల రుణాల రికవరి ఎక్కడా డిఫాల్ట్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. మహిళా సంఘాల సోమ్ము ఎక్కడా దుర్వినియోగం చేయవద్దని అన్నారు. జనవరి చివరి నాటికి ఎన్.పి.ఏ మన జిల్లాలో అతి తక్కువ ఉండాలని, 100% రికవరీ వైపు దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రుణాల చెల్లింపులో నిర్లక్ష్యం, అలసత్వం వహించే మహిళా సంఘాల పట్ల రెవెన్యూ రికవరి యాక్ట్ అమలు చేయాలని, అవసరమైతే వారికి సంబంధించిన ఆస్తులు, భూముల వేలం ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి 1100 పైగా లబ్ధిదారులకు మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందించినా చాలా మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణం ప్రారంభించడం లేదని కలెక్టర్ తెలిపారు. మండలాల్లో అధికారులు రుణం పంపిణీ చేసిన లబ్ధిదారులను ఫాలో అప్ చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని లేని పక్షంలో సంబంధిత లక్ష రూపాయల రుణ రికవరీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇండ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లను రద్దు చేస్తామని, అప్పుడు ఆ రుణాలు ఎన్.పి.ఏ అయ్యే అవకాశం ఉంటుందని, అలా జరగకుండా అధికారులు జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాల గ్రేడింగ్ సరిగ్గా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి గన్ని బ్యాగుల రికన్సెలేషన్ పూర్తి చేయాలని, మహిళా సంఘాలకు 100% కమీషన్ పూర్తి స్థాయిలో అందేలా చూడాలని అన్నారు. ధాన్యం కేంద్రాల నిర్వాహకులు కొంతమంది అలాట్ మెంట్ కు మించి రైస్ మిల్లులకు ధాన్యం తరలించినట్లు గుర్తించామని, రాబోయే సీజన్ నుంచి ఇటువంటి సంఘటనలు పునరావృతం కావద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆర్థిక లావాదేవీల సంబంధించి అన్ని వివరాలను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు రికార్డ్ అప్డేట్ చేయాలని అన్నారు. విఓఏ భవనాల నిర్మాణానికి గ్రామ పంచాయతీ తీర్మానంతో ప్రతిపాదనలు జనవరి 26 నాటికి పంపాలని అన్నారు. వీ-హబ్ ను వచ్చే వారం ప్రారంభించే అవకాశం ఉందని, ఆసక్తి గల మహిళలకు అవసరమైన శిక్షణ అందించేందుకు రిజిస్టర్ చేయాలని, వీరు రెగ్యులర్ గా శిక్షణ తీసుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు డిఆర్డిఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి.

అక్షర కలం : చిట్యాల



అతివేగంతో బైక్ నడపడం వల్ల అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన చిట్యాల మండలం, గుండ్రంపల్లి గ్రామంలో 65వ నంబర్ జాతీయ రహదారి పై మంగళవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలం, రేపోణి గ్రామానికి చెందిన పగిండ్ల ఉప్పలయ్య (50) టీజి07 ఏసిటీ/ఆర్ 1566 నెంబర్ గల తన సొంత ద్విచక్ర వాహనం పై హైదరాబాద్కు వెళుతూ చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి గ్రామ శివారులో అతివేగంగా అజాగ్రత్తగా బైకు నడపడంతో అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ప్రమాద సూచిక బోర్డు కు ఢీకొని అనంతరం చెట్టుకు ఢీకొట్టడంతో మృతిని తలకు బలమైన గాయాలయ్యాయి. అటుగా వెళుతున్న ప్రయాణికులు ప్రమాదాన్ని గమనించి వెంటనే స్థానిక చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించడం తో అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో హైదరాబాదులోని 0కామినేని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు అక్కడి వైద్యులు తెలియజేశారని అన్నారు. మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మామిడి రవికుమార్ తెలిపారు.

### మాజీ మంత్రి కేటీఆర్ కు ఘన స్వాగతం..

అక్షర కలం: చిట్యాల.

నల్గొండ జిల్లా చిట్యాల మండలంలో మాజీ మంత్రి ప్రస్తుత సిరిసిల్ల నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావుకి బీఆర్ఎస్ నేతలు చిట్యాల లో ఘనంగా స్వాగతం పలికారు నూతనంగా గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లు, పాలకవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమానికి గాను ఖమ్మం వెళ్తున్న బిఆర్ స్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ కు బుధవారం చిట్యాల పట్టణ కేంద్రంలో నగరికల్ మాజీ శాసనసభ్యుడు చిరుమర్తి లింగయ్య



ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని కనకదుర్గ సెంటర్ వద్ద కేటీఆర్ కాన్వాయ్ ని ఆపి ఆయనకు పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ చిరుమర్తి లింగయ్య కు, బిఆర్ఎస్ కార్యకర్తలకు, నాయకులకు అభివాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, మెండే సైదులు, బొబ్బలి శివశంకర్ రెడ్డి, ఆగు అశోక్, జిట్ట శేఖర్, ఆవుల ఆనంద్ పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధం

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

నల్గొండ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదినికి వివరించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ (రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు వివరిస్తూ జిల్లాలోని 7 మున్సిపాలిటీలో ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామన్నారు. అఖిలపక్ష నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఓటరు జాబితా పై వారు ఇచ్చిన అభ్యంతరాలు స్వీకరించామని, ఓటరు జాబితాలో ఫోటోలు రావాలని కొంతమంది రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగారని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేశామని, అలాగే బ్యాలెట్ బాక్సులు,టీముల ఏర్పాటు,సిబ్బంది శిక్షణ,తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని జిల్లా కలెక్టర్ల తో మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను ఓటరు జాబితా, అఖిలపక్ష సమావేశాల ఏర్పాటు, సమావేశంలో వారు చెప్పిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూసుకోవాలని, ఎన్నికల కమిషన్ ఎప్పుడు నోటిఫికేషన్ జారీ చేసిన ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేసుకోవాలని ,అఖిలపక్ష ప్రతినిధుల నుండి ఓటరు జాబితా పై స్వీకరించిన అభ్యంతరాలు, వారు చెప్పిన అభ్యంతరాల ను పరిగణంలోకి తీసుకొని తుది ఓటరు జాబితా ప్రకటించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు ,రిసెప్షన్ కేంద్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసుకోవాలని, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఏర్పాటు వంటి అంశాలపై సూచనలు చేశారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి తదితరులుఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



# రామగుండం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

**జిల్లా వైద్యాధికారి డా. . ప్రమోద్ కుమార్**

**పట్టణ పీహెచ్‌సీల వైద్యులతో సమీక్ష**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి , జనవరి 07 అక్షర కలం

రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను మరింత పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా._. ప్రమోద్ కుమార్ సూచించారు. సిమ్స్ ప్రభుత్వ మెడికల్ కళాశాల, రామగుండంలోని సమావేశ మందిరంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంతర్గాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్య అధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.క్షేత్రస్థాయిలో నెలలు నిండిన గర్భిణీలను నిరంతరం ట్రాక్ చేస్తూ, బర్త్ ప్లానింగ్ పూర్తిగా రామగుండం ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన ఆదేశించారు. ప్రసవాలకు నిష్ణాతులైన గైనకాలజిస్టులు, నర్సింగ్ సిబ్బంది ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారని, ఉచిత టిఫ్ఫా స్కానింగ్ వంటి సౌకర్యాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఆశా కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తమ పరిధిలోని గర్భిణీలను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావాలని సూచించారు.ఎన్‌సీడీ (అసంక్రమిత వ్యాధులు) స్క్రీనింగ్‌లో నెలకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్లు వారానికి కనీసం 20 కేసులు, ఎంఎల్‌హెచ్‌పీలు 50 కేసులు క్రాస్ వెరిఫికేషన్ చేయాలని తెలిపారు. ప్రతి మధుమేహం, రక్తపోటు కేసును తప్పనిసరిగా ఎన్‌సీడీ పోర్టల్‌లో వైద్యాధికారి లాగిన్ ద్వారా నమోదు చేయాలని సూచించారు.ప్రతి క్యాన్సర్ కేసును స్క్రీనింగ్ చేయాలని, రిఫరల్ కేసులను మెడికల్ ఆఫీసర్లు పరిశీలించాలని అన్నారు. రామగుండం ప్రభుత్వ ఆసుపత్రిలో డే కేర్ క్యాన్సర్ కీమోథెరపీ సేవలు అందుబాటులో ఉన్నాయని, వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కోరారు.వంద శాతం వ్యాక్సినేషన్ సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని, డ్రాప్‌అవుట్ కేసులు లేకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓపీ సంఖ్య పెంచాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డా. రాజమౌళి, డా. వి. వాణిశ్రీ, డా. బి. శ్రీరాములు, డా. బి. కిరణ్, ఓబీజీవై ప్రొఫెసర్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా. అరుణ, ఓబీజీవై ప్రొఫెసర్ ఓ హెచ్‌ఓడీ డా. శ్రీదేవి, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో సమ్మక్కసారలమ్మ గద్దెల పునః ప్రారంభం

**హాజరైన రామగుండం ఎమ్మెల్యే దంపతులు**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 07 అక్షర కలం



గోదావరిఖని గోదావరి నది ఒడ్డున సమ్మక్క,సారలమ్మ గద్దెల పునఃప్రారంభమయ్యాయి. బుధవారం జాతర కమిటీ సభ్యులు,పూజారుల భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిం చారు.ం రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్,మనాలి దంపతులు హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగుండం నియోజకవర్గ ప్రజలు సుఖసం తోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ దాదాపుగా రూ.7 కోట్ల వ్యయంతో సింగరేణి,ఎన్టీపీసీ,మున్సిపల్ శాఖల సమన్వయంతో నూతనంగా సమ్మక్కఉసారలమ్మ గద్దెలను ప్రతిష్ఠాత్మకంగా నిర్మించా మని,గద్దెల ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడేలా భక్తులను ఆకట్టుకునే విధంగా అత్యంత సుందరంగా అభివృద్ధి చేశామని తెలిపారు.భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచు కుని,భవిష్యత్ తరాలకు శాశ్వత ఆధ్యాత్మిక వారసత్వంగా నిలిచేలా ఈ గద్దెల పునఃనిర్మాణ పనులు చేపట్టామని,రానున్న సమ్మక్క,సారలమ్మ జాతరను లక్షలాది భక్తులు హాజరయ్యేలా సమగ్ర ఏర్పాట్లు చేశామన్నారు.జాతర సందర్భంగా ఏర్పడే ఆకస్మిక జనసంచారం,భక్తుల భద్రత,తాగునీరు,విద్యుత్,శానిటేషన్ తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించామని,అధికారులసమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

# కాల్వవోడ్డు మున్నేరు వంతెన పై కార్లు, ఆటోల రాకపోకలకు అనుమతి: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

సంక్రాతి పండుగ సందర్భంగా వాహనాల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ఖమ్మం పరిసర ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల జిల్లాలకు వెళ్ళే ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నేటి నుండి జనవరి 20 వరకు నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు పాత వంతెన పై కార్లు, ఆటోల రాకపోకలకు తాత్కాలికంగా అనుమతిస్తున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఖమ్మంలో కేవలం బైపాస్ బ్రిడ్జ్ మీద ఎక్కువ ట్రాఫిక్ వెళ్లడం వలన సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో కాలవొడ్డు మున్నేరు పాత బ్రిడ్జ్ పైన నుండి ఆటోలు, కార్లు కూడా అనుమతించడం జరుగుతుందని, కావున ప్రజలందరూ గమనించగలరని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ అప్రోచ్ రోడ్ కొరకు రెండు వైపులా తవ్వి ఉన్నందున ప్రజలు ఇరుకు మార్గంలో ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణించాలని సూచించారు.



# అన్నదాతకు అన్ని రకాలుగా ప్రోత్సాహం..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**హార్టికల్చర్ శాఖ ఆధ్వర్యంలో రైతులకు రూ. 30 వేల వ్యవసాయ**

**పరికరాల అందజేత..**

**ఉద్యాన శాఖ అధికారిని హిమబిందు ఆధ్వర్యంలో కార్యక్రమం..**

**లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..**

**అర్హులందరికి అందిస్తామని హామీ**

అక్షర కలం షాద్నగర్



రంగారెడ్డి జిల్లా షాద్నగర్ : అన్నదాతలకు అన్ని విధాల ప్రోత్సాహం అందించి వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఉద్యానవన శాఖ అధికారిని హిమబిందు ఆధ్వర్యంలో లబ్ధిదారులైన 205 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 30 వేల విలువైన వ్యవసాయ పరికరాలను అందించారు. ఇందులో ట్రేలు, వర్మీ కంపోస్ట్ కు సంబంధించిన పరికరాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని, ఎమ్మెల్యే రైతుబిడ్డ కావడం వల్ల రైతులను ఆదుకునేందుకు ముందుకు వస్తున్నారని వెల్లడించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు అన్ని విధాల అండగా ఉన్న ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి అగ్రి కమిషన్ ఏర్పాటు ద్వారా నూతన సంక్షమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఉద్యానాలు, పండ్ల తోటలను ప్రోత్సహించే దిశగా ఈ పరికరాలను అందించడం జరుగుతుందన్నారు. దీనికి చైర్మన్ గా రైతుబిడ్డ అయినా మాజీ ఎమ్మెల్సీ కోదండరాం ఉండగా, వ్యవసాయంపై పూర్తిగా అవగాహన కలిగిన భవాని రెడ్డి, కాంతిరెడ్డి లాంటి వాళ్లు సభ్యులుగా ఉన్నారని గుర్తు చేశారు. రైతులకు వ్యవసాయపరంగా లాభాల బాటలో నడిపించేందుకు ఏం చేయాలో వీరికి స్పష్టత ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గతంలో కూరగాయలు, పండ్లు ఎగుమతి చేసుకునే వాళ్ళం.. ఇప్పుడు దిగుమతి చేసుకునే పరిస్థితి ఏర్పడింది. దీనిని అధిగమించే దిశగా క్షేత్రస్థాయిలో వ్యవసాయాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం రైతు వేదికలు ఏర్పాటు చేసిన వాటిని వినియోగంలోకి తెలియదని, ప్రస్తుతం వాటిని వినియోగించి రైతులకు అక్కడి నుంచే సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. వ్యవసాయ శాఖ ఏడిఏ హిమబిందు పనితీరును ఆయన ప్రశంసించారు. ఒక్కో రైతుకు అందిస్తున్న ఈ 30 వేల విలువైన పరికరాలను ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే వారికి కూడా అందిస్తామని స్పష్టం చేశారు. రైతులు జిజి, బుచ్చయ్యతోపాటు అందరూ రైతులకు వీటిని అందించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కృష్ణారెడ్డి, అయ్యవారిపల్లి సర్పంచ్ గోపాల్ రెడ్డి, మధురాపురం సర్పంచ్ శివారెడ్డి, వెలిజెర్ల సర్పంచ్ బాబు నాయక్ పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి**

**ప్రతిమండలంలో పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులను**

**సమీక్షంచాలి**

**పెట్రోల్ బంకు ఏర్పాటు చేసేందుకు స్థలాలకై చర్యలు తీసుకోవాలని ఆదేశం**







అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

రెవెన్యూ అధికారులు అంకితభావంతో, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.పెండింగ్ లో ఉన్న వివిధ రకాల దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో రెవెన్యూ అంశాల పై సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న భూ భారతి, భూ రికార్డులు, భూమి వివాదలు, రెవెన్యూ సదస్సులలో సాదా బైనామా లపై వచ్చిన దరఖాస్థలను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. ప్రతిమం డలంలో పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులను సమీక్షంచాలని, భూ సంబంధ వ్యవహారాలలో పారదర్శకతకు ప్రాధ్యనత ఇవ్వాలని తెలిపారు. అసైన్డ్ భూముల విషయంలో పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించాలని చెప్పారు. విద్యార్థుల ఉపకార వేతనాలకు సంబంధించి విద్యార్థులు ఇబ్బందులు పడకుండా కుల, ఆదాయ ధ్రువపత్రాలను వెంటనే ఇవ్వాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేసే కార్యక్రమంలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి ఒక పెట్రోల్ బంకు ఏర్పాటు చేసేందుకు స్థలాలకై చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ లో భాగంగా ఇప్పటివరకు 61 శాతం పూర్తి చేయడం జరిగిందని, దీనిని 75 శాతానికి తీసుకు వెళ్లేందుకు ప్రతిరోజు బిఎల్ఓ లతో సమీక్షంచాలని అన్నారు. రెవిన్యూ అధికారులందరూ అంకితభావంతో, చిత్త శుద్ధితో పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేయాలని చెప్పారు. ఈ సమీక్ష సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు, తహసిల్దార్లు హాజరయ్యారు.

# సీతారామ డీస్ట్రిబ్యూటరీ భూ సేకరణ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి....

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ_నాల్ భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షంచిన అదనపు కలెక్టర్**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



సీతారామ డీస్ట్రిబ్యూటరీ_నాల్ భూ సేకరణ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం అదనపు కలెక్టర్ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ_నాల్ పనులకు భూసేకరణపై, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షంచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి రైతులకు సాగునీరు అందించేందుకు అవసరమైన డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు.సీతారామ ప్యాకేజీ 2 సంబంధించి 12ఎల్-ఆర్ఎం1 మైనర్ కాల్వ ద్వారా కల్లూరు, పెనుబల్లి మండలాల్లో 12 వేల 454 ఎకరాల ఆయకట్టు సాగునీరు అందుతుందని, దీనికి సంబంధించి అవసరమైన భూముల సేకరణ కోసం పెనుబల్లి మండలంలో ఎస్.డి.ఆర్. ప్రక్రియ ఫిబ్రవరి 3, 2026 నాటికి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలంలో ఎంజాయ్ మెంట్ సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి పబ్లిక్ నోటిఫికేషన్ జారీ చేయాలని తెలిపారు. గ్రామాల వారీగా ఎంజాయ్ మెంట్ సర్వే పురోగతి వివరాలను ఆరా తీసిన అదనపు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. సీతారామ ప్రాజెక్టు డీస్ట్రీబ్యూటరీ కాల్వలకు సంబంధించి పబ్లిక్ నోటిఫికేషన్ జారీ చేసి 45 రోజులు గడువు ముగిసిన తర్వాత భూముల సేకరణ ప్రక్రియలో భాగంగా గ్రామ సభ నిర్వహించి చట్టం ప్రకారం అవార్డు జారీ, తదుపరి చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, సర్వేయర్లు, సంబంధిత మండల తహసిల్దార్ లు, ఇరిగేషన్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం

# నూతన ఆర్టీసీ బస్ సర్వీస్ ని ప్రారంభించిన మంత్రి వివేక్



**మందమర్రి/ చెన్నూరు జనవరి 07 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రి మార్కెట్ ఏరియా ఆర్టీసీ బస్టాండ్‌లో నూతనంగా ప్రవేశపెట్టిన మందమర్రి–రామకృష్ణపూర్ (వయా) ఉ మంచిర్యాల షెడ్యూల్( షటిల్) ఆర్టీసీ బస్సును కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన, సురక్షతమైన ప్రజా రవాణా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామాలు, పట్టణాలను అనుసంధానించే విధంగా ఆర్టీసీ సేవలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ నూతన బస్ సేవతో మందమర్రి, రామకృష్ణపూర్ పరిసర ప్రాంతాల ప్రజలకు జిల్లా కేంద్రం మంచిర్యాలఅబశ్రీశ్రీకు వెళ్లే ప్రయాణం మరింత సులభతరంగా మారుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రవాణా సౌకర్యాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వినూత్నంగా రూపొందించిన తపస్ నూతన కాలెండర్:

**– నవ వసంతానికి నాందివిద్యాప్రగతికి వారధి**




**(అక్షర కలం నారాయణపేట, జిల్లా ప్రతినిధి, జనవరి,07)**

తపస్ నూతనంగా ఆవిష్కరించిన 2026 క్యాలెండర్లో వినూత్న అంశాలను పొందుపరచడం జరిగింది, ప్రతి నెల జరిగే తల్లిదండ్రుల సమావేశం, విద్యార్థుల నో బ్యాగ్ డే తేదీలను, బడిబాట ప్రచారం, ప్రభుత్వ బడుల గొప్పతనం గురించి ప్రత్యేకంగా పొందుపరుస్తూ విద్యా ప్రగతికి వారధిగా రూపొందించడం జరిగిందని ధన్వాడ మండల విద్యాధికారి గాయత్రి గారు మండలంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా తెలిపారు. ముఖ్యఅతిథిగా తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ అనుపటి మల్లిఖార్జున్ హాజరై మాట్లాడుతూ నిరంతరం ఉపాధ్యాయుల సంక్షమం కోసం పాటుపడడమే తపస్ లక్ష్యమని అన్నారు. మండలంలోని ప్రతి పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులకు క్యాలెండర్లు అందిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేష్ బాబు , ప్రధాన కార్యదర్శి రవి వర్మ, గౌరవ అధ్యక్షులు శేఖర్ గౌడ్జిల్లా నాయకులు తిరుపతయ్య, రమేష్, చిన్నరాయుడు, మరియు శైలజ, స్వప్న, ప్రవీణ, తులసమ్మ, లీలబాయి , నరసింహ చారి, నరేష్ కుమార్, అశోక్ కుమార్ భానుప్రసాద్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మందిపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీకి మహిళల హర్షం



**( అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,07)**

ధన్వాడ : ధన్వాడ మండలంలోని మందిపల్లి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ పుల్లగిరి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హత కలిగిన మహిళలకు చీరలను అందజేశారు. సర్పంచ్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థుల సంక్షమమే తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షమ పథకం ప్రజలందరికీ చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. లబ్ధిదారుల సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించే దిశగా ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు.కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### బీసీ, ఎంబీసీ యువతకు ఉచిత శిక్షణ..బీసీ వెల్ఫేర్ అధికారి సంజవ

**అక్షరకలం నల్గొండ**

బీసీ, యం.బీసీ, కులాలకు చెందిన నిరుద్యోగ యువతి, యువకులకు నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి కోసం వివిధ రంగాలలో ఉచిత ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు ఇన్చార్జి బీసీ సంక్షమ శాఖ అధికారి సంజీవ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.2025 -26 ఆర్థిక సంవత్సరానికి గాను వ్యవసాయం, రిటైల్, టెలికమ్యూనికేషన్ రిటైల్, ఐటీ అండ్ ఐటిఈఎస్ అపారల్ , బ్యూటీ, విల్నెస్ ఆర్టీసన్ (చేతి వృత్తుల వారికి) మొదలైన వాటిలో మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ బి.సి. కార్పొరేషన్, హైదరబాద్ వారి ద్వారా ఉచిత ట్రైనింగ్ ఇస్తారని పేర్కొన్నారు. ఉచిత ట్రైనింగ్ తీసుకొనుటకు బీసీ, యం బీసీ, కులాలకు చెందిన నిరుద్యోగ యువతి, యువకులకు కనీస వయస్సు 18 సంవత్సరముల నుండి 40 సంవత్సరములు లోపు ఉండి కనీసం 10 వ తరగతి పాస్ అయి ఉండాలి. ఈ ట్రైనింగ్ జిల్లా హెడ్ క్వార్టర్ యందు గాని, రెవిన్యూ డివిజన్ హెడ్ క్వార్టర్ యందు ఇస్తారని, ట్రైనింగ్ వ్యవధి వివిధ కోర్సులను అనుసరించి 10 రోజుల నుండి 6 నెలల వ్యవధి వరకు ఉంటుందని తెలిపారు. ఈ ట్రైనింగ్ పీరియడ్ యందు భోజన వసతి, ఆకామిడేషన్ కల్పించడంతోపాటు స్టైపండ్ కూడా ఇస్తారని పేర్కొన్నారు. ఈ విషయంపై బుధవారం జిల్లా బీసీ సంక్షమ శాఖ కార్యాలయంలో బీసీ, ఎంబీసీ కుల నాయకులతో సమావేశం కూడా నిర్వహించామని తెలిపారు. కావున ఆసక్తి గల బీసీ, యంబీసీ కులాలకు చెందిన నిరుద్యోగ యువతి, యువకులు కుల ధ్రువీకరణపత్రం, విద్యార్హత ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటో, దరఖాస్తు వెంట జతపర్చి ఈనెల 12లోగా కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

# ఉద్యాన పంటల వ్యర్థాల నుంచి ఆదాయం

## ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి



**హైదరాబాద్ అక్షర కలం**

ఉద్యాన పంటలలో పంటకోత అనంతరం 30% నష్టం జరుగుతున్న నేపథ్యంలో వాటిని విలువైన సంపదగా మార్చుకునేందుకు పరిశోధనలు జరుపుతున్నట్లు శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి తెలిపారు. ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయంలో కజిన్ 3డి ల్యాబ్ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారతదేశం లో 500 లక్షల టన్నుల పండ్లు ఉత్పత్తి అవుతున్నాయని, వీటిలో 150 లక్షల టన్నులు వ్యర్థాలుగా మారుతున్న నేపథ్యంలో విలువైన ఉత్పత్తులగా మార్చేందుకు అవకాశాలు వినియోగించుకోవాలని కోరారు. కూరగాయలు, పండ్ల వ్యర్థాలలో చెక్కర శాతం ఎక్కువగా ఉండటంతో అత్యంత విలువైన బయో ఇథనాలు గా మార్చుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా టమాటా, ఉచ్చ పంటల వ్యర్థాలనుంచి ఇప్పటికే ఎక్కువ మొత్తంలో బయో ఇథనాలు ఉత్పత్తి చేస్తున్నట్లు గణాంకాలు ఉన్నాయని పేర్కొన్నారు. అధిక విలువ గలిగిన ఉత్పత్తుల తయారీతో, వ్యర్థాల నుంచి బంగారం, అలాగే గ్రీన్ ఎకానమీ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని డాక్టర్ రాజి రెడ్డి తెలిపారు.

### ఉద్యాన పంటల్లో యాంత్రికరణతో ఉత్పత్తి ఖర్చులు తగ్గుతాయి: వర్సిటీ వీసీ డాక్టర్ దండా రాజిరెడ్డి

ఉద్యాన పంటల్లో యాంత్రికరణతో భవిష్యత్తులో పంట సాగు ఖర్చులు తగ్గడంతో పాటు, ఉత్పత్తుల నాణ్యత, దిగుబడులు పెరుగుతాయని తద్వారా రైతులకు నికర ఆదాయాలు పెరుగుతాయని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లో డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఉద్యాన పంటల్లో తక్కువ కాలంలోనే కాయల కోత, ప్రూనింగ్, కాయల నాణ్యత పరిశీలనకు తద్వారా నాణ్యమైన పంట ఉత్పత్తులకు యాంత్రికరణను భారీగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. మామిడిలో పండ్ల కోత యంత్రాలు, అలాగే పండ్లపై కవర్లు తొడగడం, మిరపలో కాయలు తెంపడం, అలాగే జామ, నిమ్మ, నేరేడు, దానిమ్మలో కాయల నాణ్యత కాపాడుతూనే తెంపడానికి కావాల్సిన పరికరాలని అభివృద్ధి చేసేందుకు పరిశ్రమలతో మాట్లాడుతున్నట్లు ఆయన చెప్పారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్, డీన్ ఆఫ్ హార్టికల్చర్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్. జె. చీనా, సి ఆర్ ఏ డి ఏ మాజీ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ, త్రీ కజిన్ ల్యాబ్స్ ప్రతినిధి డాక్టర్ సుధాకర్, రోబో సిక్స్ కంపెనీ ప్రతినిధి సునీల్, యూనివర్సిటీ కన్సల్టెంట్ డాక్టర్_. వీరాంజనేయులు, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్. డి. లక్ష్మనారాయణ, డైరెక్టర్ ఆఫ్ ఫైనన్షన్ డాక్టర్ సురేష్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డాక్టర్ ఎన్. శ్రీనివాసన్, యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ ఎం.రాజశేఖర్, టెక్నికల్ సెక్రటరీ ప్రొఫెసర్ పిడిగం సైదయ్య, టెక్నికల్ ఆఫీసర్ అశ్విన్ పాల్గొన్నారు.

# జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్ష సమావేశం




**అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి జనవరి 7 :**

జిల్లాలోని ఏంజీ ఎన్ఆర్ఈజీఎస్ కింద నిర్మాణంలో ఉన్న పనుల మరియు ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల గూర్చి బుధవారం వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయా గ్రామంలో ఏంజీ ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన పనులు అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, సబ్ సెంటర్, గ్రామ మహిళా సమాఖ్య, ఫుడ్ గ్రేన్ స్టోరేజ్, ఆయా పాఠశాలలో ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణాల పైన సమీక్షంచారు. ఆయా గ్రామంలో స్థల కొరత గల గ్రామాల్లో సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ లతో సమావేశం నిర్వహించి స్థల అన్వేషణ చెయ్యాలని డిపిఓను ఆదేశించారు. స్థలం ఉండి పనులు మొదవలవ్వని వాటిని వెంటనే పనులు యుద్ధ ప్రతిపాదకన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒక ప్రణాళిక ప్రకారం పనుల్లో ప్రతి వారం పురోగతి సాధించాలని నిర్మాణంలో ఉన్న పనులు ఫిబ్రవరి 15 వరకు పూర్తి చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థలం దొరకని గ్రామాల్లో పనులను రద్దు చెయ్యాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జడ్పీ సీఈవో రమేష్, డిపిఓ రవీందర్, డి ఈ ఓ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఈ చిరంజీవులు, ఏ ఈ తదితరులు పాల్గొన్నారు.

# కృషి, క్రమశిక్షణతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు

**అక్షర కలం : చిట్యాల**



విద్యార్థులు కృషి , క్రమశిక్షణతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అని ఇంపాక్ట్ ఫౌండేషన్ రీజనల్ డైరెక్టర్ గూడూరు అంజిరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలోని లయోలా టెక్నో హై స్కూల్ లో బుధవారం రోజున మోటివేషనల్ కార్యక్రమానికి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యలను పెట్టుకున్నప్పుడే వాటిని సాధించేందుకు క్రమశిక్షణతో పట్టుదలతో కృషి కృషి చేస్తే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చా అని అన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను గురువులను గౌరవించడంతోపాటు దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మోటివేషనల్ స్పీకర్ నందికొండ రవీందర్ రెడ్డి పాఠశాల చైర్మన్ ఎన్.ఎఫ్ సుందర్ రాజ్, రీజనల్ ప్రెసిడెంట్ కోట్ల సాయికిరణ్, పాఠశాల డైరెక్టర్ తీగల కిరణ్, మూర్తల వెంకన్న, బెల్లం శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాభివృద్ధికి శ్రీకారం చుట్టిన సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి అక్షర కలం**

జహీరాబాద్ మండలం రాయిపల్లి గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. గెలిచి నెల రోజులు కాకముందే ఇచ్చిన మాట ప్రకారం ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇచ్చి త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చేశామని ఆయన అన్నారు. మురికి కాలువల నిర్మాణం మొదలుపెట్టామని అతి త్వరలో పూర్తి చేస్తామని ఆయన అన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామని, గ్రామ సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని యువత మహిళలు అందరూ తనకు మద్దతు ఇచ్చారని వారి అభివృద్ధికి తాను ఎల్లవేళలా దోహదపడతారని ఆయన అన్నారు.





# ఆకాశమే హద్దు.. అవకాశం వదలొద్దు

**పేటలో సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించిన డీఎస్పీ.**



**(అక్షర కలం , నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,07)**

విద్యార్థులు చదువు, క్రీడలను సమాన ప్రాధాన్యత ఇచ్చి ఆకాశమే హద్దుగా ముందుకు సాగాలని నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య సూచించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథరిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సీఎం కప్ 2025- 26 క్రీడా పోటీల సందర్భంగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో బుధవారం ఉదయం సీఎం కప్ టార్చ్ ర్యాలీని స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివ రెడ్డి తో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, చదువు కు కూడా చాలా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి వారిని అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేలా చేయడమే లక్ష్యంగా సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించి ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కాగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ మినీ స్టేడియం నుంచి సత్య నారాయణ చౌరస్తా,పాత బస్టాండ్ సెంటర్ చౌక్ మీదుగా దామరగిద్ద కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేష్ శెట్టి, మార్కెట్ కమిటి డైరెక్టర్ శరణప్ప, ఎస్ ఐ వెంకటేశ్వర్లు, పీడీ గొడుగు నర్సిములు, వ్యాయామ ఉపాధ్యాయులు సాయి, అనంత సేన, బాల్ రాజ్, రమణ, రత్నయ్య, అక్తర్ పాషా, మైనార్టీ గురుకుల కళాశాల, బీసీ బాలికల జూనియర్ కళాశాల, స్థానిక క్రికెట్ అకాడమీ క్రికెటర్లు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# నీళ్ల దాత సుఖీభవ

**ఉచిత వాటర్ ఫిల్టర్ కేంద్రాన్ని ప్రారంభించిన మంచిరేవుల అశోక్**

**దాహానికి దారి చూపిన యువనేత... మంచిరేవుల అశోక్ సేవలు అభినందనీయం**

**హాజరైన బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి,పట్టణ సిఐ విజయ్ కుమార్**

**అక్షర కలం షాద్నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్: షాద్‌నగర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఈశ్వర్ కాలనీలో మినరల్ వాటర్ కొనలేని స్థితిలో ఉన్న పేద కుటుంబాలకు ఉచితంగా స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలన్న సంకల్పంతో యువ నాయకుడు మంచిరేవుల అశోక్ మరో గొప్ప సామాజిక సేవకు శ్రీకారం చుట్టారు. ఈ సేవా కార్యక్రమాన్ని బీజేపీ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,షాద్‌నగర్ పట్టణ సీఐ విజయకుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్‌ను ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాలుష్యంతో నిండిన నీటి వల్ల అనేక రకాల వ్యాధులు ప్రజలను వెంటాడుతున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మంచి రేవుల అశోక్ ముందుకొచ్చి స్వచ్ఛమైన త్రాగునీరును ఉచితంగా అందించడం సమాజానికి ఆదర్శవంతమని కొనియాడారు. ఇది రాజకీయాలకు అతీతంగా చేపట్టిన నిజమైన ప్రజాసేవగా అభివర్ణించారు. నీళ్ల దాత మంచి రేవుల అశోక్ మాట్లాడుతూ...ప్రతి కుటుంబం ఆరోగ్యంగా జీవించాలంటే ముందుగా శుద్ధి చేసిన త్రాగునీరు అందుబాటులో ఉండాలని అన్నారు. డబ్బుల్లేని పేదవారు కూడా భయపడకుండా మంచి నీరు తాగాలన్నదే తన ఆశయమని, ఇది తన బాధ్యతగా భావించి ప్రారంభించిన సేవా కార్యక్రమమని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఒక ఫిల్టర్ బాటిల్ ఉచితంగా అందిస్తామని స్పష్టం చేశారు.రానున్న రోజుల్లో మరిన్ని కాలనీల్లో ఇలాంటి ప్లాంట్లు ఏర్పాటు చేసి సేవలు విస్తరించాలని ఆకాంక్షంచారు.కాలనీలో స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, మంచిరేవుల అశోక్ లాంటి యువకులు ముందుకొచ్చి ఉచిత ఫిల్టర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమని కాలనీవాసులు, పెద్దలు ప్రశంసించారు. ఈ సేవ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.కాలనీలోని ప్రతి కుటుంబం స్వచ్ఛమైన నీరు తాగి ఆరోగ్యంగా ఉండాలన్నదే తన లక్ష్యమని మంచిరేవుల అశోక్ మరోసారి స్పష్టం చేశారు. ఇది రాజకీయాలకతీతంగా సామాజిక బాధ్యతగా చేపట్టిన కార్యక్రమమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.ప్రజలకు నిత్యం ఉచితంగా శుద్ధి చేసిన త్రాగునీరు అందేలా ఈ ప్లాంట్‌ను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఈశ్వర్ కాలనీ అనుబంధ కాలనీవాసులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు సమాజంలో ఆదర్శంగా నిలుస్తాయని, యువత ఇందులో భాగస్వామ్యం కావాలని అందరూ ఆకాంక్షంచారు. మంచిరేవుల అశోక్ సేవలు మరింతగా విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమం లో సాయి కృష్ణ, పాండురంగం, మోహన్ రెడ్డి, పాల్గొన్నారు.



# రైతులు బ్యాంకులు అందించే పథకాలు, రాయితీలు ఉపయోగించుకోవాలి

### జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్






అక్షర కలం నిర్మల్

బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో, పట్టణంలోని ప్రాంతీయ కార్యాలయంలో రైతు ఉత్పత్తిదారుల సంఘంతో, బ్యాంకు, వ్యవసాయ శాఖల అధికారులు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్డీఎం రామ్ గోపాల్ మాట్లాడుతూ, రైతుల అభివృద్ధికి సహకారం అందించేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. రైతులందరూ బ్యాంకులకు వెళ్లి తమకు ప్రభుత్వాలు అందించే ఆర్థిక సంబంధ పథకాలు, రాయితీ పథకాలు, ఇతర పథకాల గురించి వివరాలు అడగాలన్నారు. బ్యాంక్ అధికారులు సైతం క్షేత్రస్థాయిలో గ్రామాల్లో రైతులకు ప్రభుత్వ పథకాలు, రుణాలపై అవగాహన కల్పిస్తున్నారని వివరించారు. రైతులు ముందుకు వచ్చి ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, టిజిబి ప్రాంతీయ మేనేజరు నవీన్ కుమార్, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, టిజిబి మేనేజర్ విలాస్, రైతులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు వేధింపులకు గురైతే ధైర్యంగా షీ టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వండి.- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు .

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,07)

మరికల్ మండలం, కన్మనూరు గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, ర్యాగింగ్, బ్మ్లాయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్ కామెంట్ , రాంగ్ కాల్స్ ,మొదలగు సమస్యలపై విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు చేనప్ప మాట్లాడుతూ... మహిళలకు



విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీ టీం నెంబర్ 8712670398 కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు అని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగ ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు అలాగే ఎహెచ్ టియు మానవ అక్రమ రవాణా జరగకుండా నివారించుటకి పనిచేస్తుంది. మానవ అక్రమ రవాణా చేసి ఆర్గాన్ అమ్మడం, వెట్టిచాకిరీ చేపించడం, వ్యభిచారం, చైల్డ్ మ్యారేజ్ చేపించడం జరుగుతుంది. ఇలాంటివి జరగకుండా ఎహెటియు పనిచేస్తుంది అని తెలిపారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణ చదువుపై శ్రద్ధ కలిగి ఉండాలని చిన్నప్పటినుండి బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించవచ్చు అని షీ టీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు బాలరాజు, జ్యోతి, కవిత ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రైమరీ స్కూల్ తనిఖీ

నాంపల్లి అక్షర కలం



సుంకి శాల గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ శ్రీ కలకొండ దుర్గయ్య గారి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్ది రజిత పంచాయతీ కార్యదర్శి మరియు వార్డు సభ్యులు నేతల మౌనిక కలకొండ అరవింద్ ఎరుకల సునీత జింకల రమ్య గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ ప్రజలు అన్ని శాఖల అధికారులు పాల్గొని గ్రామ అభివృద్ధి కొరకై ప్రజల యొక్క సలహాలు సూచనలు తీసుకొని వివిధ రకాల పనులకు తీర్మానం చేయడమైంది అదేవిధంగా పాలకవర్గ సభ్యులందరితో కలిసి ప్రైమరీ స్కూల్ ను తనిఖీ చేయడం జరిగింది అక్కడ స్కూల్ టీచర్ మరియు పిల్లలు ఒకే రూమ్ లో అన్ని క్లాసుల చెప్తున్నాము కావున వాళ్ళు ఇబ్బంది ఉందని చెప్పడం ద్వారా క్లాస్ రూమ్ అడిగిన వెంటనే వారం రోజుల్లో క్లాస్ రూమ్ ఏర్పాటు చేయి స్తామని హామీ ఇవ్వడం జరిగింది నాణ్యమైన విద్య మరియు పౌష్టికమైన ఆహారం అందించాలని వారికి సూచించినారు నేను ప్రతివారం ప్రభుత్వం ఇస్తున్నట్లు గుడ్లతో పాటు తన సొంతంగా ఒకరోజు చైన్ తో పిల్లలకు ఆహారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది

# అన్నదాతకు అన్ని రకాలుగా ప్రోత్సాహం..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### హార్టికల్చర్ శాఖ ఆధ్వర్యంలో రైతులకు రూ. 30 వేల వ్యవసాయ పరికరాల అందజేత..

### ఉద్యాన శాఖ అధికారిని హిమబిందు ఆధ్వర్యంలో కార్యక్రమం..

### లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..

### అర్హులందరికి అందిస్తామని హామీ

అక్షర కలం షాద్నగర్





రంగారెడ్డి జిల్లా షాద్నగర్ : అన్నదాతలకు అన్ని విధాల ప్రోత్సాహం అందించి వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఉద్యానవన శాఖ అధికారిని హిమబిందు ఆధ్వర్యంలో లబ్ధిదారులైన 205 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 30 వేల విలువైన వ్యవసాయ పరికరాలను అందించారు. ఇందులో ట్రేలు, వర్మీ కంపోస్ట్ కు సంబంధించిన పరికరాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని, ఎమ్మెల్యే రైతుబిడ్డ కావడం వల్ల రైతులను ఆదుకునేందుకు ముందుకు వస్తున్నారని వెల్లడించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు అన్ని విధాల అండగా ఉన్న ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి అగ్రి కమిషన్ ఏర్పాటు ద్వారా నూతన సంక్షమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఉద్యానాలు, పండ్ల తోటలను ప్రోత్సహించే దిశగా ఈ పరికరాలను అందించడం జరుగుతుందన్నారు. దీనికి చైర్మన్ గా రైతుబిడ్డ అయినా మాజీ ఎమ్మెల్సీ కోదండరాం ఉండగా, వ్యవసాయంపై పూర్తిగా అవగాహన కలిగిన భవాని రెడ్డి, కాంతిరెడ్డి లాంటి వాళ్లు సభ్యులుగా ఉన్నారని గుర్తు చేశారు. రైతులకు వ్యవసాయపరంగా లాభాల బాటలో నడిపించేందుకు ఏం చేయాలో వీరికి స్పష్టత ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గతంలో కూరగాయలు, పండ్లు ఎగుమతి చేసుకునే వాళ్ళం.. ఇప్పుడు దిగుమతి చేసుకునే పరిస్థితి ఏర్పడింది. దీనిని అధిగమించే దిశగా క్షేత్రస్థాయిలో వ్యవసాయాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం రైతు వేదికలు ఏర్పాటు చేసిన వాటిని వినియోగంలోకి తెలియదని, ప్రస్తుతం వాటిని వినియోగించి రైతులకు అక్కడి నుంచే సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. వ్యవసాయ శాఖ ఏడిఏ హిమబిందు పనితీరును ఆయన ప్రశంసించారు. ఒక్కో రైతుకు అందిస్తున్న ఈ 30 వేల విలువైన పరికరాలను ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే వారికి కూడా అందిస్తామని స్పష్టం చేశారు. రైతులు జిజి, బుచ్చయ్యతోపాటు అందరూ రైతులకు వీటిని అందించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కృష్ణారెడ్డి, అయ్యవారిపల్లి సర్పంచ్ గోపాల్ రెడ్డి, మధురాపురం సర్పంచ్ శివారెడ్డి, వెలిజెర్ల సర్పంచ్ బాబు నాయక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం

### డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో వాహనదారులకు విస్తృత ప్రచారం






సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

జాతీయ రహదారి మాసోత్సవంలో భాగంగాడెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ (ఇుూా) ఆధ్వర్యంలో జాతీయ రహదారిఉ65 పై ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారుల కోసంరోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన నియమాలు, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిన ఆవశ్యకత గురించి వాహనదారులకు వివరించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాహనదారులకు అభినందనగా ఫ్లయర్లు, స్టిక్కర్లు పంపిణీ చేశారు. అలాగే రాత్రి వేళల్లో వాహనాలు స్పష్టంగా కనిపించేలా మూడు చక్రాల ఆటోలు మరియు ట్రక్కుల వెనుక భాగాలకు రెట్రో–రిఫ్లెక్టివ్ టేప్ను అమర్చారు. ఇది ప్రమాదాలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారి మహేష్ కుమార్ పాల్గొని, రోడ్డు భద్రతపై విలువైన సూచనలు అందించారు. డీటీపీఎల్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం రహదారులను మరింత సురక్షతంగా మార్చే దిశగా తీసుకున్న కీలక ముందడుగుగా నిలిచింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని డీటీపీఎల్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో డీటీపీఎల్మేనేజర్లు విజయేందర్ రెడ్డి, నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేస్తా అని మాట ఇచ్చి మరిచిపోయిన ఎమ్మెల్యే

### బీజేవైఎం రాష్ట్ర నాయకులు పొనగంటి మహేష్ గౌడ్

అక్షర కలం నాంపల్లి

పాత తాలూకా ఆయన నాంపల్లి మండల కేంద్రంనీ రెవెన్యూ డివిజన్ చేసి బస్ డిపో ఏర్పాటు చేయాలి అని బీజేవైఎం రాష్ట్ర నాయకులు పొనగంటి మహేష్ గౌడ్ అన్నాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో1982లో పూర్వ తాలూకా కేంద్రమైన నాంపల్లి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే నాంపల్లి రెవెన్యూ డివిజన్ చెయ్యాలని గతంలో నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో 27 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేసినప్పుడు మునుగోడు ఉప ఎన్నికలలో ప్రస్తుత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు నాంపల్లి ని రెవిన్యూ డివిజన్ గా చేస్తానని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ ఎలాంటి నిర్ణయాలు తీసుకోకపోవడంతో సిగ్గుచేటు అని అన్నారు అన్ని అర్హతలు ఉన్న నాంపల్లిని ప్రస్తుతం శాసనసభ సమావేశాలలో నాంపల్లి రెవిన్యూ డివిజన్ ప్రకటించి నాంపల్లి మండల ప్రజలకి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల మళ్లీ నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితితో మాట్లాడి ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ఆయన అన్నారు



# జిల్లా ప్రజలు ఆకార్ ఆశా హాస్పిటల్ (కూకట్పల్లి, హైదరాబాద్) ద్వారా అందిస్తున్న ఉచిత పునర్నిర్మాణ శస్త్ర చికిత్స సేవలను సద్వినియోగం చేసుకోవాలి .. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అక్షరకలం నిర్మల్

బుధవారం కలెక్టరేట్ లో ఆకార్ ఆశా హాస్పిటల్కు చెందిన వైద్యులు కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలసి, తమ హాస్పిటల్లో ఉచితంగా అందిస్తున్న వైద్య సేవల వివరాలను తెలియజేశారు. అనంతరం ఉచిత శస్త్ర చికిత్సలకు సంబంధించిన పోస్టర్ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆకార్ ఆశా హాస్పిటల్ వారు పునర్నిర్మాణ శస్త్ర చికిత్సలను పూర్తిగా ఉచితంగా నిర్వహించడంతో పాటు, చికిత్స పొందే వారికి ఉచిత భోజనం, ఉచిత వసతి సదుపాయాలు కూడా కల్పిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన బాధితులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్, కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ సౌమ్య, ఆకార్ ఆశా హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ లిఖిత గుప్తా, డాక్టర్ శాలిని, డాక్టర్ మంజుల పాల్గొన్నారు.







# నేడు నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

అక్షరకలం నల్గొండ

నేడు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లా కేంద్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 08:30 హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తన నివాసం నుండి బయలుదేరి 10:30 గంటలకు నల్గొండ పట్టణంలోని ఇందిరా భవన్ (క్యాంప్ ఆఫీస్) కు చేరుకుంటారని, ఉదయం 11:00 గంటలకు ఈశ్వరమ్మ గుట్ట వద్ద 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ ను ప్రారంభిస్తారని,ఉదయం 11:30 గంటలకు పానగల్ సమీపంలోని వల్లభరావు చెరువు అభివృద్ధికై 3.65 కోట్ల రూపాయలతో చేపట్టే పనులకు శంకుస్థాపన, మధ్యాహ్నం 12:00 గంటలకు లేప్రసీ కాలనీ, అద్దంకి రోడ్డు వద్ద 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 12:30 టి యు ఐ డి సి, ఎస్ఈ కార్యాలయం, వాటర్ సప్లై కార్యాలయాలకు ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై సమీక్షస్తారని, మధ్యాహ్నం 01:00 మోతీ కుంట వద్ద నీటి వనరుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని,మధ్యాహ్నం 01:30 నల్గొండ మండలం, దోర్నకల్ వద్ద 33/11 కేవీ సబ్‌స్టేషన్ కు ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు. భోజన విరామం తర్వాతసాయంత్రం 03:00 గంటలకు జిల్లా కలెక్టరేట్‌లో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అధికారిక సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని, సాయంత్రం 05:00 కలెక్టరేట్ వెనుక భాగంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేస్తారని, సాయంత్రం 05:30 డీఈవో కార్యాలయం, బస్టాండ్ నుండి పెద్దబండ వరకు ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. రాత్రి 06:30 గంటలకు మంత్రి నల్గొండ నుండి తిరుగు ప్రయాణమై హైద్రాబాద్ వెళతారని తెలిపారు.



# సీఎం కప్పులో ద్వితీయ స్థానం సంపాదించిన క్రీడాకారులకు సన్మానం



అక్షరకలం నిర్మల్ టౌన్

ఈరోజు ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 2025లో జరిగిన సీఎం క పోటీలలో ఆటిపాట్ లో ద్వితీయ స్థానం సంపాదించడం జరిగింది ఈ క్రీడాకారులను టీజీ పేట ఆధ్వర్యంలో ఈరోజు సన్మానించినారు దీనికి ముఖ్యఅతిథిగా డివైస్ ఓ శ్రీకాంత్ రెడ్డి గారు మరియు ఎస్ జి ఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్ గారు మరియు టీజీ పేట అధ్యక్షులు నరాల సత్తయ్య గారు కార్యదర్శి వన్నెల భూమన్న గారు ఆర్య పార్టీ కార్యదర్శి సంజీవ్ గారు మరియు అన్నపూర్ణ గిరి శామ్యూల్ దేవేందర్ ప్రమోద్ అరవింద్ తదితర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ టీంకు కోచ్ గా వ్యవహరించిన సాయికుమార్ అఖిల లను అభినందించారు.

# వంతెన లేక కష్టాలు..

### శ్రమదనంతో తాత్కాలిక వంతెన నిర్మించుకున్న గ్రామస్థులు..

అక్షరకలం నిర్మల్

నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని కొసగుట్ట యాపలగూడ మధ్యలో ఉన్న దోత్తి వాగుపై వంతెన లేక ఇబ్బందులు పడుతున్న గ్రామాలు... గ్రామస్థులు కలిసి ఆ దోత్తి వాగుపై



బండ రాళ్లను పేర్చి ట్రాక్టర్ సహాయంతో వంతెన నిర్మించుకొన్న గ్రామస్థులు.. పండించిన పంట మార్కెట్ కు తీసుకపోవడానికి ఇబ్బందులకు గురి అవుతున్నామని అధికారులు వెంటనే స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతున్న గ్రామస్థులు కోరుతున్నారు.



# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### ఈ నెల 18 వరకు సంతకాల సేకరణ

### 19న తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు



అక్షరకలం నల్గొండ

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి. సలీం, జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. బుధవారం బేవరేజ్ అమాలి వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం మహిళా ప్రాంగణం గోదాంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు ఏడు లక్షల మంది వివిధ సంస్థల్లో పని చేస్తున్న హమాలీలు ఉన్నారు. వ్యవసాయ మార్కెట్ హమాలీలు, దడువాయిలు, చాటేసడం, రైస్ దాల్ మిల్, బజార్ ముఠా, గ్రామీణ హమాలీలు, సివిల్ సప్లై, జిసిసి, స్టేట్ వేర్ కార్పొరేషన్, ఎఫ్సిఐ, బేవరేజెస్, కోల్డ్ స్టోరేజ్లు, కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్, ట్రాన్స్పోర్ట్, ఎలక్ట్రిసిటీ స్టోర్, ఆర్టీసి, రైల్వే, సిమెంట్, స్టీల్, ఐపి ఇలా అనేక రకాల హమాలీలు వివిధ సంస్థలలో ఎగుమతులు, దిగుమతులు చేస్తున్నారని అన్నారు. హమాలీల శ్రమ నుండి ప్రభుత్వాలకు కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు జమౌతుంది. సమాజంలో సకల ప్రజలకు సరుకులు అందించటంలో హమాలీలు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇంత చాకిరి చేస్తున్న ఏలాంటి రక్షణ చర్యలు తీసుకోవటం లేదు. ప్రభుత్వాలు హమాలీల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికలకు ముందు హమాలీలందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, సంక్షేమ పథకాల అమలు చేస్తామని, ప్రతి మండలంలో హమాలీ కాలనీలు ఏర్పాటు చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిన నేటికీ అతి గతి లేదు తెలంగాణ ఏర్పాడిన నాటి నుండి నేటి వరకు గత బిఆర్ఎస్ కాని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కాని హమాలీల సామాజిక భద్రత రక్షణ కోసం ఏలాంటి చర్యలు తీసుకోలేదు. హమాలీల రక్షణ కోసం భవన నిర్మాణ కార్మికుల వలె హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వం గుర్తింపు కార్డులు పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, పిల్లలకు స్కాలర్షిప్లు ప్రమాదబీమా తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ఎన్నికల ముందు ప్రకటించిన వెల్ఫేర్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఐఎస్ఓ తీర్మానం ప్రకారం 50 కిలోలపై బడిన బరువులను నిషేధించాలని, 50 సం లు పైబడిన హమాలీ కార్మికులందరికీ కనీస పెన్షన్ నెలకు రూ.9 వేలు ఇవ్వాలని, ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి,అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న హమాలీలకు ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇచ్చి పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా తదితర సౌకర్యాలు కల్పించాలని, ఇండ్లు లేని పేద హమాలీల అందరికీ ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, గోదాముల వద్ద మంచినీరు, విశ్రాంతి గదులు, సైకిల్ షెడ్లు, మరుగుదొడ్లు తదితర మౌలిక సౌకర్యాలు కల్పించాలని, హమాలీ పనిచేస్తూ ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ.25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జనవరి 8 నుండి 18 వరకు సంతకాల సేకరణ చేసి 19 తాసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నా చేయాలని, ఫిబ్రవరి మొదటి వారంలో జిల్లా కలెక్టరేట్ ధర్నా, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా జరుగు చలో హైదరాబాద్ కార్యక్రమం లో అన్ని రంగాల హమాలీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, బేవరేజెస్ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంబడి వెంకన్న, కార్యదర్శి వనపర్తి సోములు, ఉపాధ్యక్షులు నల్లపోతు మధుసూదన్, కోశాధికారి రామకృష్ణ, సీనియర్ సభ్యులు చల్లా యాదయ్య, రాంబాబు, లొడంగి ఉపేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ప్రవేశాలు ప్రారంభం..

### 2026-27 విద్యాసంవత్సరానికి దరఖాస్తుల ఆహ్వానం...

### ఈనెల 21లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి....

### మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇదే సరైన సమయం..

### నిడమానూరు గురుకుల ప్రిన్సిపాల్ ఉషారాణి..

అక్షర కలం నాగార్జునసాగర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాంఘిక,గిరిజన, వెనుకబడిన తరగతుల బీసీ జనరల్ గురుకుల విద్యాలయం లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ దరఖాస్తు తేదీ జనవరి 21,2026 చివరి దశకు చేరుకుంది,ఈ నేపథ్యంలో బుధవారం నాడు నిడమానూరు సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు,ఈ సందర్భంగా ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారిణి విద్యా రాణి ఆదేశాల మేరకు నిడమానూరు మండలం పరిసర ప్రాంతాలలో విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక సువర్ణ అవకాశం కల్పించిందన్నారు, 5 వ తరగతిలో ప్రవేశంతో పాటు,6 నుండి 9 వ తరగతుల్లో మిగిలి ఉన్న ఖాళీల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు కేవలం చదువు మాత్రమే కాకుండా విద్యార్థుల్లోని నైపుణ్యతను పెంచేందుకు ఇక్కడ ప్రత్యేక శిక్షణ ఇస్తారు,కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఇంగ్లీష్ మీడియం బోధన,ఉచిత వసతి,పౌష్టికాహారం అందించడం ఈ సంస్థల ప్రత్యేకత అని పేర్కొన్నారు. పేద,మధ్యతరగతి విద్యార్థులకు ఇదొక గొప్ప సువర్ణ అవకాశం అని తెలిపారు. దరఖాస్తు చివరి తేదీ జనవరి 21,2026 పరీక్ష తేదీ ఫిబ్రవరి 22,2026 (ఉదయం 11 నుండి 1 వరకు) కొనసాగుతుందని తెలిపారు,గురుకుల దరఖాస్తులు ప్రభుత్వ వెబ్‌సైట్ అధికారిక పోర్టల్ ట్ప్రజూం:7/స్త్రఎవ్.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు,ఒక ఫోన్ నంబర్‌పై ఒకే దరఖాస్తుకు మాత్రమే అనుమతి ఉంటుంది,కాబట్టి వివరాలు నమోదు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు,గడువు సమీపిస్తున్న తరుణంలో వెబ్‌సైట్‌పై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది,కాబట్టి చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే ఆన్‌లైన్ కేంద్రాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలనరు.

# ఎన్టీఆర్ మినీ స్టేడియంలో పోటీలు

అక్షర కలం నిర్మల్





నిర్మల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మినీ స్టేడియంలో పోటీలను నిర్వహించడం జరిగింది . దీనికి ముఖ్య అతిథిగా డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి పాల్గొని పోటీలను ప్రారంభించారు దీనికి వివిధ స్కూల నుండి 300 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది అందులో ఏజ్ కేటగిరీలో 8 10 14 20 సంవత్సరాల వయసు గల క్రీడాకారులు పాల్గొన్నారు రన్నింగ్ త్రోసులలో పాల్గొనడం జరిగింది . ఇందులో టిజిపేట అధ్యక్షులు నరాల సత్తయ్య కార్యదర్శి వన్నెల భూమన్న ఎస్జీఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్ అన్నపూర్ణ అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి సామల్ ఆర్గనైజర్ గిరి సాయికుమార్ ప్రమోద్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల..... సర్పంచ్ ,వార్డు సభ్యుల ఖర్చుల వివరాలు అందజేయాలి

### – మరికల్ మండల అధికారి జి .రామ్ గోపాల్....

(అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి,జనవరి 07) ,



నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని గతం నెలలో జరిగిన స్థానిక ఎన్నికల్లో పోటీచేసిన సర్పంచ్, గ్రామ వార్డు సభ్యుల ఎన్నికల ఖర్చుల రసీదులతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 27 వరకు నివేదికలను అందజేయాలని మరికల్ మండల అధికారి జి .రామ్ గోపాల్ తెలిపారు. మంగళవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన గెలిచిన అబశ్రీశ్రీసర్పంచులు, ఓడిన సర్పంచులు, అదేవిధంగా గెలిచిన వార్డు సభ్యులు ఓడిన వార్డు సభ్యులు ఖర్చు చేసినా మసీదులతో పాటు పూర్తి వివరాల నివేదికలను ఈనెల 27 వరకు అందజేయాలన్నారు. లేనియెడల ఖర్చు చేసిన పూర్తి వివరాలను ఇవ్వకపోతే ఏ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత మూడు సంవత్సరాల వరకు కోల్పోతారని ఆయన హెచ్చరించారు. మరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన గెలిచిన సర్పంచులు ఓడిన సర్పంచులు, గెలిచిన వార్డు సభ్యులు ఓడిన వార్డు సభ్యులు తప్పనిసరిగా ఖర్చుల వివరాల పూర్తి వివరాలను మరికల్ ఎంపిడిఓ కార్యాలయంలో అందజేయాలని ఆయన వివరించారు.

# దానవాయిగూడెంలో చేయుతనందించిన కాంగ్రెస్ నేత “చల్లా కృష్ణ”

అక్షర కలం/ దానవాయిగూడెం:

పాలేరు నియోజకవర్గ పరిధిలోని 59వ, డివిజన్ దానవాయిగూడెంకి చెందిన “బైముతక భద్రమ్మ” ఇటీవల కాలంలో అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు తుంభూరు దయాకర్ రెడ్డి సలహామేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు “చల్లా కృష్ణ “ మృతుల కుటుంబాన్ని పరామర్శించి , ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి మనోధైర్యంని నింపారు, బుధవారం రోజు”దశదిన కార్యక్రమానికి “ తమ వంతు సహాయంగాలి “చల్లా కృష్ణ” 5,000/ రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లపుడూ కాంగ్రెస్ పార్టీ తరుపున అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చల్లా కృష్ణ టీమ్ సభ్యులు పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు .



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955